జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 269 విశాఖపట్నం ఆదివారం 28 మే 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# సహకరిస్తే సరే.. అడ్డొస్తే..

# తొక్కుకుంటూ పోతాం..

## ప్రజలు మెచ్చేలా సంక్షేమం.. ఎన్నికలకు సిద్ధం కండి

## నేడు టీడీపీ ఫేజ్-1 మేనిఫెస్టో.. :చంద్రబాబు నాయుడు



రాజమండ్రి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు వేడుకలు శనివారం రాజమండ్రిలో ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. క్రీస్తు శకం మాదిరిగా ఎన్టీఆర్ శకం ప్రారంభమవుతుందని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఎన్టీఆర్ వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సి ఉందని, రాజమండ్రిని పుష్కర వేళ రాజమహేంద్రవరంగా పేరు మార్చామని చంద్రబాబు తెలిపారు. తెలుగుజాతి చరిత్ర తిరగరాసే రోజు వస్తుందని, రాష్ట్రాన్ని కాపాడాలని అందరూ సంకల్పం తీసుకోవాలని చంద్రబాబు పిలుపిచ్చారు. దేశంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టాలని, సహకరిస్తే సరే.. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని అన్నారు. కార్యకర్తల త్యాగాలు తాను మర్చిపోనని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని స్పష్టం చేశారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీఅని.. సంపద పేదలకు పంచడం తెలిసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లల్లో రూ. 2.47 లక్షల కోట్ల అవినీతి జరిగిందని, ఏపీలో సంపద దోపిడీ ఎక్కువ.. ధరల బాదుడు ఎక్కువని చంద్రబాబు విమర్శించారు. స్కాముల్లో జగన్ మాస్టర్ మైండ్ అని, సీఎం నోరు తెరిస్తే అన్నీ అబద్దాలేనని, కోడికత్తి డ్రామా.. మద్య నిషేధం వంటివన్నీ డ్రామాలేనని ఎద్దేవా చేశారు. రావణాసురుడు సాధువు రూపంలో వచ్చి సీతను ఎత్తుకెళ్లినట్టు.. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ ఓట్లేయించుకున్నారని విమర్శించారు. రూ 2 వేల నోట్లన్నీ జగన్ దగ్గరే ఉన్నాయని, పెద్ద నోట్ల రద్దుకు టీడీపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సంక్షేమం తెలుసు.. సంపద సృష్టి తెలుసునని, అనేక సంక్షేమ కార్యక్రమాలు మొదలు పెట్టింది టీడీపీయేనని అన్నారు.

(మిగతా 2లో..)

## 29న జిఎస్ఎల్వి -ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం



సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా) : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేసింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈ నెల 29 వ తేదీ ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జిఎస్ఎల్ వి -ఎఫ్12 రాకెట్ ను ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ రాకెట్ ద్వారా ఎన్ వి ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. శ్రీహరికోట లోని రెండవ ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుంది. 2232 కిలోల బరువు ఉండే ఎన్ వి ఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని భూధృవ కక్షలో ప్రవేశ పెట్టనున్నారు. ఈ ఉపగ్రహం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరనున్నాయి. ప్రస్తుతం మొబైల్ ఫోన్ లలో వాడుతున్న జిపిఎస్ తరహాలో నేవిగేషన్ ఉపగ్రహం సేవలు అందిస్తుంది. దీంతో పాటుగా భూగోళ,సముద్ర మార్గాలలో దారి చూపడానికి వైమానిక ప్రయోజనాల కోసం ఉపయోగ పడుతుంది. వ్యవసాయ రంగానికి, విమానాల సర్వీసులకు, అత్యవసర ప్రయోజనాలకు, సముద్రంలో మత్య సంపదను గుర్తించడానికి, వివిధ ప్రభుత్వ శాఖల ప్రయోజనాల కోసం ఈ ఉపగ్రహంఉపయోగపడుతుంది. 51.7 మీటర్లు ఎత్తు, 420 టన్నులు బరువు కలిగిన జిఎస్ఎల్వి -ఎఫ్12 రాకెట్ మొత్తం 3 స్టేజిలు ఉంటుంది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 18 నిమిషాల నుండి 19 నిమిషాల మధ్య సమయంలో ఎన్ వి ఎస్ -01 ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్షకు చేర్చడం జరుగుతుంది. ఈ ఉపగ్రహం 12 సంవత్సరాల పాటు సేవలు అందించే విదంగా ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించి ఉన్నారు.గతంలో ప్రయోగించి ఉన్న నేవిగేషన్ ఉపగ్రహాలకన్నా అత్యంత అధునాతన సాంకేతిక పరికరాలను ఈ ఉపగ్రహంలో పొందుపరచడం జరిగింది.

ఆహ్వానం

మాస్టర్ కీ TV

Jai B Bhoomi News Channel Limited

CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కీ టీవీ ఛానెల్ సమావేశం

28 మే 2023, సాయంత్రం గం. 5.00 లకు

Address: Ambedkar Bhavan Office, Beside State Library, Guntur.

ముఖ్య అతిథి

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs

ఛైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానెల్

ఎజెండా

వివిధ కులాలు మరియు రంగాల నుండి బోర్డు డైరెక్టర్ల నియామకం

Prospective Directors

శ్రీ కటికల రవికుమార్
State Co-ordinator PARS
Independent Media Owner
Master key Tv Channel

శ్రీ గురజాల శ్రీనివాసరావు
AP Incharge
Master key Tv Channel

డాక్టర్. సి.ఎస్.రావు
Independent Media Owner
Master key Tv Channel



## రెండో తేది నుంచి ఎపి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 2వ తేదీ నుంచి ఏపీ టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారులు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 గంటలకు నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. మే 6వ తేదీన ఏపీ పదో తరగతి ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. 72.26 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

# బుధవారం వరకు అరెస్ట్ చేయవద్దు..

## సిబిఐ కి హైకోర్టు ఆదేశం



హైదరాబాద్ : వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని బుధవారం వరకు అరెస్ట్ చేయవద్దని సిబిఐని హైకోర్టు ఆదేశించింది.. అవినాష్ తల్లి అనారోగ్యం కారణంగా హైకోర్టు ఈ నిర్ణయాన్ని వెలువరించింది. అవినాష్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ సందర్భంగా అవినాష్ తరుపు న్యాయవాదులు బుధవారం వరకు అరెస్ట్ చేయకుండా అదేశాలు ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు.. దీంతో హైకోర్టు సిబిఐ అభిప్రాయం కోరింది.. తమకు అభ్యంతరం లేదని తెలపడంతో ముందస్తు బెయిల్ ఇవ్వకుండా కేవలం బుధవారం వరకు మాత్రమే ఆరెస్ట్ కాకుండా సాధారణ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ముందస్తు బెయిల్ పై తుది తీర్పు బుధవారం వెలువరిస్తామంటూ విచారణను ఆ రోజుకి వాయిదా వేసింది హైకోర్టు.కాగా వివేకా హత్య రాజకీయ ప్రేరేపితమంటూ నేడు సిబిఐ హైకోర్టులో తన వాదనలను వినిపించింది. అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్ పై శనివారం ఉదయం 10.30 గంటలకు హైకోర్టులో వాదలను ప్రారంభమయ్యాయి..సిబిఐ తరపు న్యాయవాదుల తమ వాదన వినిపిస్తూ , రాజకీయంగా అడ్డువస్తున్నరనే వివేకాను హత్య చేశారని పేర్కొన్నారు.. ఇందుకు అవినాష్ రెడ్డి నుంచి సహ నిందితులకు పెద్ద మొత్తంలో నిధులు చేరాయన్నారు.. వాటిలో రూ.46 లక్షలను తాము స్వాధీనం చేసుకున్నామని హైకోర్టు దృష్టికి తెచ్చారు.. సిబిఐ తరపున లాయర్లు హై కోర్ట్ లో జడ్జి కు తమకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని వివరించడం జరిగింది. మాజీ ఎంపీ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఇప్పటి వరకు అనుమానం ఉన్న చాలా మందిని విచారించామని.. కానీ అందరూ మాకు సరిగా విచారణ చేయడానికి సహకరించారన్నారు.

# నీతి అయోగ్ మీటింగ్‌కి ఏడుగురు ముఖ్యమంత్రులు గైర్హాజర్



న్యూఢిల్లీ : నీతి అయోగ్ కౌన్సిల్ సమావేశం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన శనివారం ఢిల్లీలో జరగనుంది. ఈ సమావేశానికి ఏడుగురు ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. వీరందరూ కూడా బిజిపియేతర పాలిత రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు కావడం గమనార్హం. రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ అనారోగ్య కారణాల వల్ల నీతి అయోగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారు. ఇక కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆయన పాల్గొనకపోవడానికి గల నిర్దిష్ట కారణాలను మాత్రం వెల్లడించలేదు.

కాగా, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ నీతి అయోగ్ కౌన్సిల్ సమావేశాన్ని బైకాట్ చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. (మిగతా 2లో..)

ప్రజాపాలన

బహుజన రాజ్యాధికారమే
ప్రజా పాలన పేపర్ లక్ష్యం

ప్రతి బహుజనుడి సమస్య
వార్త కావాలి

సమస్యల పరిష్కారానికి అడుక్కునే సంస్కృతిని
సమాధి చేయాలి


ప్రతి బహుజనుడి ఇంట్లో
ప్రజాపాలన పేపర్ ఉండాలి

ప్రతి బహుజనుడిని మేల్కొలపండి
అంబేడ్కర్ ఆశయాన్ని నెరవేర్చండి

డాక్టర్. కె. శివభాగ్యారావు బహుజన్,IRS-vrs
ఛైర్మన్ & ఫౌండర్ స్నేహా గ్రూప్

# విద్య, వైద్య రంగాల సమూల సంస్కరణలు..

## ప్రజా వ్యవహారాల ముఖ్య సలహాదారు, సజ్జల రామకృష్ణారెడ్డి




విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే. 27 : రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం మునుపెన్నడూ లేని విధంగా పలు పథకాలు, సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆ పథకాల ప్రయోజనం ఆయా వర్గాలకు అందేలా చూడడం లో క్షేత్ర స్థాయిలోని జర్నలిస్టుల పాత్ర కీలక మైందని ఆయన అన్నారు. ప్రతి వారం సి.ఆర్. మీడియా అకాడెమీ నిర్వహించే “ఆన్ లైన్ అవగాహన కార్యక్రమం” లోభాగంగా ‘రాష్ట్రాభివృద్ధిలో మీడియా పాత్ర’ అంశం పై ఆయన శనివారం ప్రత్యేక ప్రసంగం చేశారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పలు మార్పులు, సంస్కరణల ఫలితాలు, తక్కిన మరెవరికన్నా అక్కడ పనిచేసే జర్నలిస్టులకు మాత్రమే ఖచ్చితంగా తెలుస్తాయని ఆయన అన్నారు. అయితే, ఇందుకు వారు స్వయంగా చూడడం, వినడం అవసరమన్నారు. ఇలా చేయడం వారు పని చేస్తోన్న మీడియా హౌస్ విధానాలకు భిన్నం కాదనే విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. జగన్ మోహన రెడ్డి గత నాలుగేళ్లలో సమాజ మౌలిక అంశాల లో సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పేదల సుస్థిర అభివృద్ధిని కోరి ప్రవేశ పెట్టిన సంస్కరణలకు ప్రజల ఆమోదం వుందని ఆయన అన్నారు. వాలంటీర్ వ్యవస్థ, గ్రామ,వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ద్వారా క్షేత్ర స్థాయి లోమెరుగైన “డెలివరీ మెకానిజం” యేర్పడిన సంగతిని ఆయన గుర్తు చేశారు. “డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్” పద్ధతి లో నగదు ప్రయోజనాలు నేరుగా ప్రజలకు అందించడం ద్వారా అవినీతిని అరికట్టడానికి దోహదపడిందన్నారు. దీనితో పాటు, కుల మత, ప్రాంత, రాజకీయ వివక్షలేకుండా లబ్ది చేకూర్చడం జరుగుతున్న సంగతిని గుర్తించాలన్నారు. జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం విద్య, వైద్య రంగాల పై పూర్తి శ్రద్ధ పెట్టి పనులు చేస్తోందని, ఈ ఫలితాలను క్షేత్ర స్థాయి లో స్వయంగా పరిశీలించి తెలుసుకోవడం జర్నలిస్టుల కర్తవ్యం అని అన్నారు. పాఠశాలల రూపు రేఖల్ని ఆహ్లాదంగా, ఆకర్షణీయంగా “నాడు- నేడు” పథకం మార్చివేసిందన్నారు. త్రాగునీరు, పోషకవిలువలతో కూడిన ఆహారం, మరుగుదొడ్లు, వంటి మౌలిక సదుపాయాలకల్పన జరిగిందన్నారు. గ్లోబల్ పోటీ ని తట్టుకునే దిశగా ఇంగ్లీషు మీడియం, సి.బి.ఎస్.ఈ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య పరికరాలు, మందులు, డాక్టర్లు, ఇతర సిబ్బంది ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయి లో జర్నలిస్టులు “మార్పుకు” నాంది పలకాలని సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన రెడ్డి “కౌలు రైతుల” కష్టాలకొక పరిష్కారం కనుగొన్నారని ఆయన తెలిపారు. ‘భూమి యజమాని’, ఆ భూమిని కౌలుకు తీసుకుని పండించే “కౌలురైతు” ల మధ్య 11 నెలలకు ఒప్పందం చేసుకోవడం ఒక పరిష్కారంగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. తద్వారా అటు భూమి యజమాని తన భూమి పై హక్కును కోల్పోరని, కౌలు రైతుకు చట్టబద్ధమైన అన్ని ప్రయోజనాలు కలుగుతాయని ఆయన తెలిపారు. తన ఇంటిని అద్దె కు ఇచ్చే యజమాని, అందులో నివాసం వుండే “టెనెంట్” కు మధ్య కుదుర్చుకునే ఒప్పందం లాంటిదే ఇది అని ఆయన అన్నారు. ఇటువంటి అంశాల పై ప్రజలు , రైతులకు అవగాహన కల్పించడం లో జర్నలిస్టులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు ఉదయం 8 నుంచి 9 గంటల వరకు రచయిత, సీనియర్ జర్నలిస్ట్ గోవిందరాజు చక్రధర్ “వార్తలు - విలువలు” అనే అంశం పై ప్రసంగించారు. ఈ ఆన్ లైన్ సమావేశానికి సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం లో కోర్సు డైరెక్టర్ ఎల్.వి.కె.రెడ్డి, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు, డిప్లొమా ఇన్ జర్నలిజం విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు...

## సేవా పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: పరిపాలనలో సచివాలయం, వాలంటీర్ వ్యవస్థలు ఒక విప్లవమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గవర్నర్ పేటలోని ఐ.వి.ప్యాలస్ నందు 28, 29, 31, 32, 33, 36 డివిజన్ల వాలంటీర్లకు నిర్వహించిన సేవా పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ రెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన 320 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. నిస్వార్థ సేవలకు ప్రతిరూపం వాలంటీర్ల వ్యవస్థ అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు కొనియాడారు. వాలంటీర్లు అని చిన్నచూపు చూసే వారంతా తలదించుకునేలా.. గొప్ప గొప్ప సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్నారని కితాబిచ్చారు. పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన సచివాలయాలు, వాటికి అనుబంధంగా నెలకొల్పిన వాలంటీర్ వ్యవస్థ చక్కని సత్ఫలితాలిస్తున్నట్లు తెలిపారు. అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా అందించడంలో ప్రభుత్వానికి, లబ్ధిదారులకు మధ్య వాలంటీర్ వ్యవస్థ వారధిగా నిలుస్తోందని పేర్కొన్నారు. పథకాల లబ్ధి కలిగించడం, స్థానికంగా ఉన్న సామాజిక, వ్యక్తిగత సమస్యల్ని గుర్తించి అర్హులతో దరఖాస్తు చేయించడం వంటి పనుల్లో వాలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ నుంచి ఉన్నతాధికారుల వరకు అధికార యంత్రాంగం పటిష్టంగా పనిచేస్తున్న నియోజకవర్గాలలో కృష్ణా, గుంటూరు జిల్లాలో సెంట్రల్ ముందంజలో ఉందని తెలియజేశారు. జగనన్న సంక్షేమ రాజ్యంలో వాలంటీర్లే సేవా సైనికులని మల్లాది విష్ణు కితాబిచ్చారు. సంక్షేమ వ్యవస్థలో నూటికి నూరు శాతం జవాబుదారీతనంగా వాలంటీర్లు వ్యవహరించడంతో ప్రజలలో సంతృప్తిస్థాయి చాలా వరకు పెరిగిందని తెలిపారు. గతంలో రేషన్ అందుకోవాలంటే ఒక పూట కూలీ వదులుకోవాల్సిన పరిస్థితి ఉండేదని కానీ నేడు ఇంటి వద్దకే రేషన్ అందుతోందన్నారు. కరోనా కష్ట సమయంలో బయటకు రావాలంటేనే బయపడుతున్న సమయంలో.. ప్రాణాలకు తెగించి వాలంటీర్లు అందించిన సేవలు నిరుపమానమన్నారు. అందుకే వారి సేవలకు గుర్తుగా ఇప్పటికి మూడుసార్లు ప్రభుత్వం అవార్డులు అందించిందని గుర్తుచేశారు. అనంతరం అవార్డులను ప్రదానం చేశారు. 28వ డివిజన్ కు సంబంధించి 45 మందికి సేవామిత్ర., 29వ డివిజన్ కు సంబంధించి 59 మందికి సేవామిత్ర., 31వ డివిజన్ కు సంబంధించి 69 మందికి సేవామిత్ర., 32వ డివిజన్ కు సంబంధించి 65 మందికి సేవామిత్ర., 33వ డివిజన్ కు సంబంధించి 43 మందికి సేవామిత్ర., 36వ డివిజన్ కు సంబంధించి 39 మందికి సేవామిత్ర అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమీషనర్ సృజన, సీడీఓ జగదీశ్వరి, కార్పొరేటర్లు బాలి గోవింద్, శర్వాణీ మూర్తి, కొంగితల లక్ష్మీపతి, పెనుమత్స శిరీష సత్యం, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, నాయకులు కనపర్తి కొండా, గుండె సుందర్ పాల్, కొండలరావు, జయకర్, పేరం త్రివేణి రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వినుకొండ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం నడుం బిగించిన సీఐ ఎస్. సాంబశివరావు



పల్నాడు జిల్లా. వినుకొండ. మే 27 (ప్రజా పాలన ప్రతినిధి):వినుకొండ పట్టణ ప్రధాన ప్రాంతాల్లో తోపుడు బండ్ల వ్యాపారస్థుల నుండి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తోపుడు బండ్లను నిర్దిష్ట ప్రాంతంలోనే వ్యాపారం నిర్వహించుకునే విధంగా కట్టడి చేయడం కోసం ట్రాఫిక్ క్రమబద్ధీకరణ.. షాప్ కీపర్లకు మార్కింగ్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మైనర్ డ్రైవింగ్ పై గత రెండు రోజుల నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న సీఐ సాంబశివరావు శనివారం10 మంది మైనర్ల ను గుర్తించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని మరొకసారి తెలిపారు.

## వైసీపీ కుటుంబమే నా బలం: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులే తన బలమని నియోజకవర్గ అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తున్నానని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం వారి ఉనికి కోసమేనని ఎన్ని పార్టీలు కలిసివచ్చినా ఎదుర్కోగల దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. జగన్ ను ఓడించడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమవుతున్నాయని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మండల కమిటీ సమావేశం జరగాలని పార్టీ కార్యక్రమాలలో, అభివృద్ధి కార్యక్రమాలలో పార్టీ కుటుంబ సభ్యులంతా భాగస్వామ్యం కావాలని కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీ విభేదాలు లేకుండా అన్ని వర్గాల వారికి మేలు చేసిన ప్రభుత్వం తమదేనని ఆయన అన్నారు. ఆక్వా యూనివర్సిటీ, బస్టాండ్, ప్రభుత్వాసుపత్రి, పార్కులు, రహదారులు, డ్రైనేజ్ పనులు, జూనియర్ కళాశాలలు, ఇళ్ళ స్థలాలు, కమ్యూనిటీ భవనాలు తదితర మన ప్రభుత్వంలో చేసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పార్టీ కార్యకలాపాలను మరింత యాక్టివ్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, చాగంటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, కడలి రాంబాబు, జే.వి.ఆర్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహానాడులో పాల్గొన్న డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు వేడుకలలో భాగంగా మొదటిరోజు శనివారం నిర్వహించిన ప్రజా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ విజయానికి పలు విలువైన సూచనలు అందించారు.

## తొక్కుకుంటూ పోతాం..

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఫించన్లివ్వడం మొదలు పెట్టింది కూడా టీడీపీనే అన్నారు. టీడీపీ విజన్ ఏంటో హైదరాబాద్ చూస్తే తెలుస్తుందని, ఇరిగేషనుకు రూ. 64 వేల కోట్లు ఖర్చు పెట్టామని చంద్రబాబు తెలిపారు. నాలుగేళ్ల క్రితం కొత్తగా వచ్చాడు.. ఒక్క ఛాన్స్ అన్నాడు, కోడి కత్తి అన్నాడు.. డ్రామా ఆడాడు.. రాష్ట్రాన్ని నాశనం చేయడం ప్రజా వేదిక నుంచే ప్రారంభించారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, ప్రపంచ చరిత్రలో ఎక్కడా రాజధాని లేని రాష్ట్రం లేదన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని, రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. ప్రభుత్వ స్పాన్సర్ప్ టెర్రరిజం పెరిగింది. పెట్టుబడులు లేవని.. జాబ్ క్యాలెండర్ లేదని, నిరుద్యోగులకు దిక్కు తోచడం లేదన్నారు. లేని దిశా చట్టాన్ని అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా కోసం మెడలు వంచుతానన్నారని, కేసుల కోసం ప్రధానికి సాష్టాంగం చేశారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం పెడతానన్న పెద్ద మనిషి మద్య ఆదాయాన్నే తాకట్టు పెట్టారని విమర్శించారు. 0.2 శాతం మేర మాత్రమే సాఫ్ట్ వేర్ ఎగుమతులు జరుగుతున్నాయని, అన్ని రంగాల్లోనూ ఏపీ వెనుకడుగులోనే ఉందన్నారు. పుట్టబోయే బిడ్డపైనా అప్పు వేసేలా ఉన్నారని, ఇసుక లేకపోవడం వల్ల పనుల్లేక భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి టీడీపీ సైకిలుకున్న రెండు చక్రాలని, నాలుగేళ్లపాటు టీడీపీ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడినా ఎవ్వరూ భయపడలేదన్నారు. జై జగన్ అంటే వదిలేస్తామన్నా.. వినకుండా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలొదిలిన కార్యకర్తలూ ఉన్నారన్నారు. కార్యకర్తల త్యాగాలకు సెల్యూట్ చేస్తున్నానని, భవిష్యత్తులో కార్యకర్తలని ఆదుకునే బాధ్యత తనదని చంద్రబాబు స్పష్టం చేశారు.

నేడు టీడీపీ ఫేజ్-1 మేనిఫెస్టో..

రానున్న ఎన్నికలకు సంబంధించి నేడు టీడీపీ ఎన్నికల ఫేజ్-1 మేనిఫెస్టోను ప్రకటిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రజలు మెచ్చేలా, అదిరిపోయే సంక్షేమం చేద్దామని చెప్పారు. కార్యకర్తల అందరితో చర్చించి ప్రకటిస్తామన్నారు. ఎన్నికలు 2024లో వచ్చినా, అంతకంటే ముందే వచ్చినా సిద్ధమేనని తెలిపారు. వచ్చేది కురుక్షేత్రమని, ఆ యుద్ధంలో వైసిపి కౌరవ సేనను ఓడిద్దామని పిలుపునిచ్చారు. శాసన సభను గౌరవ సభ చేసి అసెంబ్లీకి వెళ్దామన్నారు.

## నీతి అయోగ్ మీటింగ్‌కి ఏడుగురు ముఖ్యమంత్రులు గైర్హాజర్

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల ఢిల్లీ పాలనా అధికారాలకు వ్యతిరేకంగా కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆర్డినెన్స్‌కు నిరసనగా కేజ్రీవాల్ నీతి అయోగ్ సమావేశాన్ని ఆయన బైకాట్ చేశారు. ఇక ఆప్ పార్టీ అధికారంలో ఉన్న మరో రాష్ట్రం పంజాబ్. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ కూడా ఈ కౌన్సిల్ సమావేశానికి హాజరుకానని, రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోకపోవడం వల్లే ఆయన ఈ సమావేశంలో పాల్గొనడం లేదని ఆయన కేంద్రానికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో జరిగిన నీతి అయోగ్ కౌన్సిల్ సమాశంలో భగవంత్‌మాన్ పాల్గొని రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై లేవనెత్తారు. రూరల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఆర్‌డిఎఫ్), రైతుల సమస్యలను కేంద్రం దృష్టి సారించడం లేదని మాన్ కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నీతి అయోగ్ కౌన్సిల్ సమావేశం కేవలం ‘ఫొటో సెషన్’గానే ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించనంతవరకు ఈ సమావేశంలో పాల్గొనడం వల్ల ఉపయోగయోగం ఉండదని మాన్ తన లేఖలో తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, పశ్చిమబెంగాల్ సిఎం మమతాబెనర్జీ, బీహార్ సిఎం నితీష్‌కుమార్‌లు కూడా నీతి అయోగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనలేదు. అయితే ఈ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించడం అంటే.. రాష్ట్ర అభివృద్ధిని బహిష్కరించడంతో సమానమని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశంలో వందకు పైగా ముఖ్యమైన అంశాలు చర్చకు రానున్నాయని, ఇందులో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాలు నష్టపోతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థిని పఠాన్ అర్సియాకు నగదు బహుమతి



పొన్నూరు మే27( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు పట్టణానికి చెందిన పఠాన్ అర్షియా 10వ తరగతిలో 530 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 460 మార్కులు సాధించి పొన్నూరు పట్టణంలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని పఠాన్ ఆర్సియా ను శనివారం అంజుమన్ కమిటీ కార్యాలయంలో కమిటీ సభ్యులు అభినందించి నగదు బహుమతిగా అందించారు. అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మాట్లాడుతూ పేద ముస్లిం విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు కమిటీ తరపున సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్(మాము) ,సెక్రటరీ షేక్ మస్తాన్, ట్రెజరర్ షేక్ కరిముల్లా, అంజుమన్ కమిటీ డైరెక్టర్లు పఠాన్ గఫూర్ ఖాన్, షేక్ సిలార్ భాష , సయ్యద్ జిలాని , పఠాన్ జమాల్ ఖాన్, మైనార్టీ నాయకులు షేక్ మొహమ్మద్ షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరూ నకిలీ ర్యాంకర్లే.. క్రిమినల్ చర్యలు తీసుకుంటాం: యూపీఎస్సీ




దిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: యూపీఎస్సీ ఫలితాల్లో తమకు ర్యాంకు వచ్చిందంటూ మధ్యప్రదేశ్, హరియాణాకు చెందిన ఇద్దరు అభ్యర్థులు చేసిన ప్రకటనలు మోసపూరితమని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) స్పష్టంచేసింది..వారిద్దరూ తమలాంటి పేర్లతో ఉన్న వేరే అభ్యర్థుల నంబర్లను చూపించి తమకే ర్యాంకులు వచ్చినట్లు తప్పుదోవపట్టించారంది. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు శుక్రవారం ఒక ప్రటకనలో పేర్కొంది. మధ్యప్రదేశ్‌కు చెందిన అయేషా మక్రానీ, అయేషా ఫాతిమాల్లో తొలి వ్యక్తి అబద్ధాలు చెప్పారని, రెండో వ్యక్తి నిజమైన అభ్యర్థి అని, ఆమెకు 184వ ర్యాంకు వచ్చినట్లు స్పష్టంచేసింది. "అయేషా మక్రానీ (తండ్రి సలీముద్దీన్ మక్రానీ) తనకు ర్యాంకు వచ్చినట్లు డాక్యుమెంట్లను ఫోర్జ్ చేసింది..ఆమె రోల్ నంబరు 7805064తో... 2022 జూన్ 5న జరిగిన ప్రిలిమ్స్‌ను రాయగా జనరల్ స్టడీస్ పేపర్-1లో 22.22, పేపర్-2లో 21.09 మార్కులు వచ్చాయి. ఈమె తదుపరి దశకు వెళ్లలేదు. మరోవైపు రోల్ నంబరు 7811744తో పరీక్ష రాసిన అయేషా ఫాతిమా (తండ్రి నిజాముద్దీన్) నిజమైన అభ్యర్థి.ఆమె 2022 సివిల్స్‌లో 184వ ర్యాంకు పొందారు. అలాగే... హరియాణాలోని రేవారీ ప్రాంతానికి చెందిన తుషార్‌దీ అబద్ధపు కథే. ఇతను 2022లో రోల్ నంబరు 2208860తో ప్రిలిమ్స్ రాశాడు.అతనికి జనరల్ స్టడీస్ పేపర్-1లో మైనస్ 22.89, పేపర్-2లో 44.73 మార్కులు వచ్చాయి. ఇతను కూడా ప్రిలిమ్స్ స్థాయిలోనే ఫెయిల్ అయ్యాడు. మరోవైపు రోల్ నంబరు 1521306తో పరీక్ష రాసిన బిహార్‌కు చెందిన తుషార్ కుమార్ నిజమైన అభ్యర్థి. అతనికి 44వ ర్యాంకు వచ్చింది" అని యూపీఎస్సీ పేర్కొంది.

## ఉగ్రవాద కుట్ర కేసులో ఎన్ఐఏ దాడులు




జబల్‌పూర్ (మధ్యప్రదేశ్): ప్రజాపాలన ప్రతినిధి: ఉగ్రవాద కుట్ర కేసులో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ ప్రాంతంలో శనివారం నాడు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దాడులు చేసింది..జబల్‌పూర్ లోని 13 ప్రాంతాల్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు జరుపుతున్నారు. భోపాల్ ఉగ్రవాద కుట్ర కేసులో బంగ్లాదేశ్ కు చెందిన జమాత్ ఉల్ ముజాహిదీన్ నిధులు సమకూర్చిందనే సమాచారంతో ఎన్ఐఏ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేస్తున్నారు. ఉగ్రవాద కుట్ర కేసులో జబల్‌పూర్ ప్రాంతంలోని అనుమానితుల ఇళ్లపై ఎన్ఐఏ అధికారులు దాడులు చేశారు. ఈ కేసులో ఎన్ఐఏ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనూ సోదాలు చేసింది. ఈ ఉగ్రవాద కుట్ర కేసులో ఇప్పటికే మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 10మందిని, బంగ్లాదేశ్ కు చెందిన మరో ఆరుగురిని ఇప్పటికే అరెస్టు చేసి, భోపాల్ కోర్టులో ప్రవేశపెట్టింది..

## బదిలీలలో అసంబంద్దాలను తొలగించండి: ఆపస్ డిమాండ్



ప్రజాపాలన ప్రతినిధి: బదిలీ ఉత్తర్వులు 47 ప్రకారం 2015 బ్యాచ్ లో బదిలీ అయిన వారికి తీవ్ర నష్టం జరుగుతుందని ఏడున్నర సంవత్సరాలు కూడా నిండకుండా వారిని బదిలీలలోకి పరిగణించడం శోచనీయమని వారికి బదిలీ మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.శ్రావణ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలాజీ ఒక ప్రకటనలో కమిషనర్ గారిని కోరారు. ప్రస్తుత బదిలీదరకాస్తు చేసిన వారికి ఎనిమిది సంవత్సరాలు పాయింట్లు రావడం లేదని 117 జీవో ఎఫెక్ట్ అయిన వారికి అదనపు పాయింట్లు ఇవ్వకుండా తర్వాత బ్యాచ్లవారికి 8 సంవత్సరాలు నిండినను అదనపుపాయింట్లు వల్ల లాభం పొందుతున్నారని అలాభాన్ని 2015 బ్యాచ్ కూడా ఇవ్వాలని, అప్పట్లో వినియోగించుకున్న ప్రిఫరెన్షియల్ క్యాటగిరి లు ఇవ్వాలని వారు కోరారు. అంతేకాకుండా అన్ని క్యాడర్ల పదోన్నతులు మాన్యువల్ గా మాత్రమే నిర్వహించాలని,బదిలీలలో ఉన్నటువంటి అసంబద్దాలను తొలగించి, బ్లాకింగ్ లేకుండా అన్ని ఖాళీలను ప్రదర్శించాలని వారు డిమాండ్ చేశారు.

## పల్నాడులో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ సరికొత్త రికార్డు..

### 1000 మందికి గుండె ఆపరేషన్లు.



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 27 (ప్రజా పాలన ప్రతినిధి): డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ నందు రికార్డు స్థాయిలో గుండెకు సంబంధించిన 1000 మంది పేషంట్లకి గుండెకు స్టంట్ లు అందులో 25 మందికి 3 పై చిలుకు స్టంట్ లు వేయటం పల్నాడు జిల్లాలోని ఒక సరికొత్త రికార్డు.నరసరావుపేట డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ నందు చిన్నపిల్లల కు ఉచిత గుండె వైద్య శిబిరం ప్రతి 2వ సోమవారం మరియు 4వ శనివారం గుండెకు సంబంధించిన ప్రొసీజర్స్ అతి తక్కువ కాలంలో వెయ్యి మందికి గుండెకు సంబంధించిన స్టంట్స్ పూర్తి చేసిన సందర్భంగా మరియు చిన్నపిల్లల గుండె వ్యాధుల శాస్త్ర నిపుణులు మొట్టమొదటిసారిగా మన పల్నాడు జిల్లాలోని అంజిరెడ్డి హాస్పిటల్ నందు చిన్నపిల్లలకు గుండెకు సంబంధించిన అన్ని రోగాలు అనగా గుండెలో రంధ్రాలు వోల్వో రీప్లేస్మెంట్, గుండె అతిగా కొట్టుకోవడం, గుండె వీక్ గా ఉండటం మొదలైన మీ పుట్టుకతో వచ్చే అన్ని రకాల జబ్బులను స్టార్ హాస్పిటల్స్ నుంచి డాక్టర్ రాజేష్ గుడిపాటి వారు చూసేదరు.ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని మొట్టమొదటిసారిగా చిన్నపిల్లల గుండె వైద్య విభాగమును మన హాస్పిటల్ లో పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని అంతేకాకుండా గుండెకు సంబంధించిన ప్రొసీజర్స్ 1000 మంది పేషెంట్లకు గుండెకు సంబంధించిన స్టంట్ లు వేసి అందులో 25 మంది పేషెంట్లకి మూడు నుంచి ఐదు స్టాంట్లు వేసిన ఘనత చరిత్ర పల్నాడు జిల్లాలోని మొట్టమొదటిగా అంజిరెడ్డి హాస్పిటల్ కి దక్కుతుందనిఅన్నారు. అంతేకాకుండా ఇంకొక మెట్టు ముందుకు ఎక్కుతూ చిన్నపిల్లలకు సంబంధించిన గుండె నిపుణులు కూడా డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో అందుబాటులో ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిన్నపిల్లల గుండె వైద్య సేవల్ని పలనాడు జిల్లా మరియు పచ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆశిస్తున్నాను అని తెలిపారు.

## రాజమహేంద్రవరం చేరుకున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 27 ( ప్రజాపాలన ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు పండుగకు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు,కార్యకర్తలు శనివారం నాడు రాజమహేంద్రవరనికి చేరుకున్నారు.పల్నాడు జిల్లా ప్రతినిధుల నమోదు కేంద్రంలో ఉత్సాహంగా నాయకులు పేర్లను నమోదు చేయించుకున్నారు. అనంతరం పల్నాడు జిల్లా ప్రతినిధుల నమోదు కేంద్రం వద్ద పేరు నమోదు చేయించుకుని బయటికి వస్తున్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబుతో టీడీపి రాష్ట్ర నాయకులు కొద్ది సేపు ముచ్చటించారు.మీ పనితనంతో నరసరావుపేటలో వైసీపీ నాయకులు ఓటమి భయం పట్టుకుందని ఇలానే పని చేస్తూ పోవాలని డాక్టర్ చదలవాడను పలువురు నాయకులు ప్రశంసించారు.మహానాడుకు వెళ్ళిన వారిలో వేల్పుల సింహాద్రి యాదవ్,కడియాల రమేష్ బాబు,పులుకూరి జగ్గయ్య,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,ఇమిడిశెట్టి కాశయ్య,కొవ్వూరు బాబు,గంగుల పెద్దిరెడ్డి,శాఖమూరి మారుతి,జాగర్లమూడి హనుమంతరావు,పల్లెల నాగిరెడ్డి,షేక్ నాగుర్,కొలికొండ కొండలు,పొత్తూరి ప్రసాద్,చల్లగుండ్ల హరికృష్ణ,తిరుమలశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా.. ఉత్సాహం

**రాజమహేంద్రవరం బాటలో తమ్ముళ్లు**

**పసుపు పండుగలో తెలుగు దండు**

**మహానాడులో పల్నాడు జిల్లా నాయకులు,కార్యకర్తల సందడి**

**పార్టీ కోటాను మించి జిల్లా ప్రతినిధులు భారీగా హాజరు**

**రేపటి బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లేందుకు కార్యకర్తలు సమాయత్తం**

**మహానాడులో ఉమ్మడి గుంటూరు జిల్లా నేతల సందడి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 27 (ప్రజాపాలన ప్రతినిధి.) తమ్ముళు రాజమహేంద్రవరానికి బాట పట్టారు,మహా పండుగకు తరలివెళ్లారు. ఆహ్వానాలు లేవని అలకపూనలేదు..ఏర్పాట్లతో సంబంధం లేదు..వాహనాలు లేవని వెనుకంజ వేయలేదు..మహానాడుకు వెళ్లడమే ధ్యేయమన్నట్లుగా గుంటూరు,పల్నాడు జిల్లాల నుంచి తెలుగు తమ్ముళ్లు శుక్రవారం రాజమహేంద్రవరానికి తరలివెళ్లారు.పసుపు పండుగ మహానాడుకు మహా ఉత్సాహంగా తమ్ముళ్లు తరలివెళ్తున్నారు.తొలి రోజు శనివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాజమండ్రికి తరలివెళ్లారు.పసుపు జెండాలతో అలంకరించిన వాహనాల శ్రేణి.. పసుపు వస్త్రాల ధరించిన నాయకులు,కార్యకర్తలతో ఆయా ప్రాంతాలు పసుపుమయంగా మారాయి.తొలి రోజు మహానాడు ప్రతినిధుల సభ అయినప్పటికీ కార్యకర్తలు ఎవరికివారు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివెళ్లారు.గుంటూరు,పల్నాడు జిల్లాల నుంచి తరలివెళ్లిన వారి సందడితో మహానాడు ప్రాంగణం దద్దరిల్లింది.పార్టీ నిర్ణయించిన కోటాను మించి జిల్లా నుంచి ప్రతినిధులు,కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఆదివారం జరిగే బహిరంగ సభకు భారీగా తరలివెళ్లేందుకు ఎక్కడికక్కడ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నారు.అయితే పల్నాడు జిల్లాలో పోలీసులు,రవాణాశాఖ అధికారులు ట్రావెల్స్ వాహనాలు మహానాడుకు వెళ్లకుండా చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నట్లు టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుకున్నా తగ్గేదేలేదని నాయకులు,కార్యకర్తలు చెప్తున్నారు.

**మహానాడులో ఉమ్మడి గుంటూరు జిల్లా నేతల సందడి**

ప్రతినిధుల సభలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు జీవీఎస్ ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసులు,ధూళిపాళ్ల నరేంద్ర,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి,కనపర్తి శ్రీనివాస్,దేగల ప్రభాకర్, తదితరులు సభలో సందడి చేశారు.

## ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం

నరసాపురం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని ప్రథమశ్రేణి శాఖ గ్రంధాలయంలో గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరం తరగతులు శనివారం




నాటికి 20వ రోజుకు చేరుకోగా ఈశిబిరంలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొంటూ ఎన్నో నూతన విషయాలు తెలుసుకుంటూ ఆటపాటలతో విజ్ఞాన వినోదాన్ని పొందుతున్నారు. దీనిలో భాగంగా శనివారం జాతీయ నాయకుల జీవిత చరిత్రలు చదివించడం, దినపత్రికలు, వివిధ పత్రికలను చదివించడం జరిగింది. కంప్యూటర్ క్లాసులను ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ నాయుడు నిర్వహించారు. కంప్యూటర్ ప్రాథమిక నాలెడ్జ్, డాటా ఎంట్రీ, ప్రాసెసింగ్ తదితర విషయాలను బాల బాలికలకు వివరించారు. స్కూల్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్ బాల బాలికలకు ఆంగ్ల భాషలో శిక్షణ ఇచ్చారు. క్యారమ్స్ ,చెస్, నీతికథలు చెప్పడం, చెప్పించడం, పద్యాలు, గేయాలు పాడించడం, చేతిరాత ప్రజల విషయాలపై జీవన్ కుమార్ శిక్షణ ఇచ్చారు. జరిగింది డ్రాయింగ్ మాస్టర్ తోట శ్రీనివాస్, సంజు అకాడమీ ఆధ్వర్యంలో వెస్టర్న్ డాన్స్ క్లాసులు ఎన్ విక్టర్ రాజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యంబాబు, సుదీర్ మోహన్, సూర్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాశ్వత భూహక్కు పథకంతో ప్రజలకు మేలు



భీమవరం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) :రైతులకు, ప్రజలకు శాశ్వతంగా మేలుజరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న శాశ్వత భూహక్కు పథకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన డ్రోన్ సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఇటువంటి సర్వే జరిగిందని తిరిగి నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు శాశ్వతంగా భూ హక్కును కల్పిస్తున్నారని అన్నారు. నేటికీ అనేకమంది రైతులకు తమ భూములకు సంబంధించి సమగ్రమైన రికార్డులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని మరోపక్క భూ అక్రమణలు, కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల బారినపడి ఎంతోమంది రైతులు కూడా ఇబ్బంది పడుతున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. ఈ డ్రోన్ సర్వే వల్ల రైతులకు తమ భూమికి సంబంధించి శాశ్వత భూహక్కు పొందుతారని అన్నారు. పట్టణంలో కూడా ఈ డ్రోన్ సర్వే వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని జిల్లాలో అన్ని పట్టణాల్లోనూ ఈ సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, టౌన్ ప్లానింగ్ ఏసిపి గౌరు శాస్త్రి , నాయకులు బొక్కా గోపి, చెల్లంకి గిరి, ఎంఎస్ఆర్, రామిశెట్టి జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ కీ TV
Jai B Bhoomi News Channel Limited
CIN NO: U74999TG2018PLC128263

మాస్టర్ కి టీవీ ఛానల్ లో డైరెక్టర్స్ ని ఈ క్రింది విభాగాల నుంచి తీసుకొనబడును

1. ప్రతి కులం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
2. ఒక్కొక్క డిపార్ట్ మెంట్ నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
3. సమస్యల గురించి పోరాడే ఒక్కొక్క సోషల్ విభాగం నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
4. మైనార్టీస్, ముస్లిం, క్రిస్టియన్, బుద్దిస్ట్ మొదలగు వారి నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
5. అభ్యుదయ వాదుల నుంచి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
6. ఒక్కొక్క పార్లమెంట్ నుంచి లేక జిల్లా నుంచి ఒక్కొక్క స్టాఫ్ రిపోర్టర్ ని తీసుకొనబడును.
7. మహిళలు & N.G.O ల నుండి ఒకర్ని లేక అంతకు మించిన ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
8. యూత్ సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి ఎక్కువ నాయకులను తీసుకొనబడును.
9. కార్మిక సంఘాల నాయకులను ఒక్కరు లేక అంతకుమించి నాయకులను తీసుకొనబడును.

ఇంకా మీకు తెలిసిన విభాగాలను తెలియపరచగలరు

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన్, IRS-vrs
చైర్మన్ మాస్టర్‌కీ టీవీ ఛానల్
(జై బి భూమి న్యూస్ ఛానల్ లిమిటెడ్)

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

ఆదివారం 28, మే 2023

# సెంగోల్ స్ఫూర్తి.. భావి భారత దీప్తి

'ఇప్పుడున్న పార్లమెంటు భవనం.. స్వాతంత్ర్యానికి ముందు, రాజ్యాంగ రచన సందర్భంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతదేశంలోనూ కీలకభూమిక పోషించింది. సెంట్రల్ హాల్‌లో జరిగిన సమావేశాలు భారతదేశం రీవీగా ముందడుగేసేందుకు బలమైన పునాదులు వేశాయి. ఈ భవనం.. దేశం ఎదుర్కొన్న ఉత్థానపతనాలకు, సవాళ్లకు, పరిష్కారాలకు, మన ఆశలు, ఆకాంక్షలకు, ప్రపంచం ఆశ్చర్యపడేలా మనోళ్లు విజయాలు సాధించిన ప్రతిక్షణానికి ఓ సజీవ సాక్ష్యం. భారతదేశ సంస్కృతిని, వారసత్వాన్ని కాపాడేలా ఇక్కడ చేసిన చట్టాలు దేశ గౌరవాన్ని మరింతగా పెంచాయి. అదే విధంగా ఈ నూతన పార్లమెంటు భవనం కూడా దేశ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోనుంది. అడుగడుగునా భారతీయతను ప్రతిబింబించేలా ఈ నూతన పార్లమెంటు భవన నిర్మాణం జరుగుతుంది' అని 10 డిసెంబర్, 2020న కొత్త పార్లమెంటు భవనానికి శంకుస్థాపన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ నూతన పార్లమెంటు భవనం.. పాత, కొత్తల కలయిక. భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి, రాజ్యాంగ నిర్మాతల ప్రేరణ, ఈ 75 ఏళ్లలో సాధించిన ప్రజాస్వామ్య విజయాల మార్గదర్శనానికి.. నవభారత నిర్మాణం, వచ్చే 25 ఏళ్ల అమృతకాలంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపడం, ప్రపంచానికి దిక్సూచిగా నిలిచేందుకు అవసరమైన ఆత్మనిర్భరతను జోడించి.. యావద్భారతీయుల శక్తిని సమ్మిళితం చేస్తూ.. మనందరికీ మార్గదర్శనంగా నిలుస్తుందని ప్రధాని అన్నారు.దీనికి తగ్గట్లుగానే.. భావిభారత ఆకాంక్షలకు అనుగుణంగా, అన్ని హంగులతో, అడుగడుగునా భారతీయత ప్రతిబింబించేలా నూతన పార్లమెంటు భవనం సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కరకమలముల మీదుగా మే 28న కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి అంతా సిద్ధమైంది. భారతీయ జీవన విధానం, సిద్ధాంతాల ప్రకారం.. జీవమున్నా, నిర్జీవమైనా ప్రతి వస్తువుకు ఒక ఆత్మ ఉంటుందనే ప్రగాఢ విశ్వాసం మనకు ఉంటుంది. ఆ ఆత్మే యావత్ శరీరానికి ఓ గుర్తింపును తీసుకొస్తుందనేది మన నమ్మకం. అలాంటిది మన నూతన పార్లమెంటు భవనానికి కూడా ఒక ఆత్మను జోడించి, దాని సాక్షిగా దేశాభివృద్ధికి అవసరమైన చట్టాల రూపకల్పన, అమృతకాల లక్ష్యాల సాధన జరగాలనేది ప్రధానమంత్రి ఆశయం. మరి ఆ ఆత్మ ఎలా ఉండాలి? న్యాయం, ధర్మానికి ప్రతీకగా ఉండాల్సిన ఆ ఆత్మ ఏంటి? అనే దానిపై కొంతకాలంగా జరుగుతున్న మేధోమథనానికి సమాధానమే.. 'సెంగోల్'. ప్రజల భాషలో చెప్పాలంటే 'రాజదండం'. ఆ దండం ఉందంటే.. అక్కడ సత్యం, న్యాయం, ధర్మం ఉంటాయనేది భారతీయుల విశ్వాసం. మన ప్రాచీన కాలంలో, ఆ తర్వాత రాజుల సమయంలో, ఆ తర్వాత స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలోనూ ఈ విషయాన్ని మనం గమనించాం. రాజులు అధికార మార్పిడి సమయంలో ఈ రాజదండాన్ని అందిస్తేనే.. 'పవర్ ట్రాన్స్‌ఫర్' ప్రక్రియ అధికారికంగా పూర్తయినట్లు భావించేవారు. మరీ ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ఈ సంప్రదాయం ఎక్కువగా కనిపించేది. చోళులు, పల్లవుల సమయం వరకు దీన్ని విరివిగా వినియోగించేవారని చరిత్ర చెబుతోంది.రాజదండానికి దేశ చరిత్రలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఇది ముందుగా చెప్పుకున్నట్లుగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపం. అందుకే ఇది చేతిలో ఉన్నంతసేపు పాలకుడు పట్టు తప్పడని, న్యాయం, ధర్మం, సత్యానికి కట్టుబడే పరిపాలిస్తాడనే బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉండేది. రాజులు కూడా ఇది చేతిలో ఉన్నంతవరకు దీన్నో బాధ్యతగా భావించేవారు. రాచరిక పాలనలో రాజే అంతిమం కాబట్టి.. ఆయన చేతిలోనే రాజదండం ఉండేది. కానీ.. ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నుకోబడిన వ్యక్తులు ఆ రాజదండం స్ఫూర్తిని కొనసాగించాలనేదే అసలైన సందేశం.మన ప్రజాస్వామ్యంలో ఇలాంటి చిహ్నాలు, వాటికి సంబంధించిన స్ఫూర్తి వాక్యాలెన్నో ఉ న్నాయి. ఇవన్నీ రాజదండం వంటివే. ప్రతి చిహ్నానికీ దానికంటూ ఓ ప్రత్యేకత, ఓ నినాదం ఉంటాయి. ఆ నినాదాలే స్ఫూర్తిని రగిలిస్తాయి, మార్గదర్శనం చేస్తాయి. సారనాథ్‌లోని అశోక స్తంభం పై భాగంలో అలంకరించబడిన లయన్ క్యాపిటల్ (నాలుగు సింహాల గుర్తు) మన జాతీయ చిహ్నం. దాని కింద రాయబడిన 'సత్యమేవ జయతే' జాతీయ నినాదం. ఈ జాతీయ చిహ్నం ప్రభుత్వ రోజువారీ పనితీరులో.. నిరంతరం 'సత్యమేవ జయతే స్ఫూర్తి'ని ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల కోసం నీతి, నిజాయితి, నిర్భీతిగా నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన ప్రేరణను కలగజేస్తుంది. భారత సుప్రీంకోర్టు చిహ్నంలోనూ నాలుగు సింహాల గుర్తు కింద 'యతో ధర్మ స్తతో జయ?ః' అని రాసి ఉంటుంది. ధర్మం ఉన్న వైపే విజయం ఉ ంటుందని దానర్థం. న్యాయవ్యవస్థకు ఇదే స్ఫూర్తి. భారతదేశ ఆర్మీ లోగో కింద 'సేవా పరమోధర్మ' అని రాసి ఉంటుంది. దేశ సేవ ఉత్తమమైన ధర్మం, తర్వాతే ఏదైనా అని దానర్థం.. ఇది నిరంతరం సైనికులకు స్ఫూర్తిని అందిస్తుంది. ఎయిర్‌ఫోర్స్‌కు 'నభ స్పృశం దీప్తం' అనే నినాదం ఉంది. భగవద్గీత నుంచి తీసుకున్న ఈ నినాదం అర్థం.. ఆకాశాన్నంటేలా విజయం సాధించాలని అర్థం. అలాగే నౌకాదళం లోగో 'శంనో వరుణం' అని రాసి ఉంటుంది. విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, వైద్య సంస్థలు ఇలా ప్రతి సంస్థకు వారి దైనందిన కార్యక్రమాల్లో స్ఫూర్తి కలిగించేందుకు చిహ్నాలు(లోగో), నినాదాలు (మోటో/స్లోగన్) ఉంటాయి. ఇదే భారతీయ సంస్కృతి.ఇలాంటి స్ఫూర్తే కొత్త పార్లమెంటు ద్వారా పార్లమెంటు సభ్యులకు కలగాలని, అనునిత్యం సత్యం, న్యాయం, ధర్మాలను గుర్తుచేయాలనేదే ప్రధానమంత్రి ఆలోచన. అందుకే పార్లమెంటు భవనంపై నాలుగు గర్జిస్తున్న సింహాలతోపాటు 'సెంగోల్' చిహ్నాన్ని పార్లమెంటులో ప్రతిష్ఠించనున్నారు. ఆధునిక కాలంలో.. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటుకు ఉన్న ప్రాధాన్యత, గౌరవం దృష్ట్యా ఈ సెంగోల్ చిహ్నాన్ని లోక్‌సభ స్పీకర్ చాంబర్‌లో ఏర్పాటుచేసేందుకు మోదీ సంకల్పించారు. ఈ పవిత్ర చిహ్నాన్ని ఏర్పాటుచేసేందుకు ఇంతకుమించిన సమున్నత స్థానం మరొకటి ఉండదని నా అభిప్రాయం. పార్లమెంటు నూతన భవన శంకుస్థాపన సమయంలో అమృతకాలపు ఆశలు, ఆకాంక్షలకు ఈ భవనం ప్రతిరూపం అని చెప్పిన ప్రధాని మోదీ.. సత్యం, న్యాయం, ధర్మమార్గంలో వీటిని చేరుకునేందుకు సెంగోల్ స్ఫూర్తిని పొందడం.. భారతదేశపు దక్షిణ, ఉత్తర ప్రాంతాల మధ్య సాంస్కృతిక, వారసత్వ సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా చేపడుతున్న కార్యక్రమాలకు ఈ సెంగోల్ ప్రతిష్ఠాపన సరికొత్త శక్తిని ఇస్తుంది.2014 తర్వాత భారతదేశ వారసత్వాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను పునఃప్రతిష్ఠించేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగానే.. విదేశాల్లో ఉ న్న భారతీయ వారసత్వ సంపదను తిరిగి స్వదేశానికి తీసుకురావడంతోపాటు.. వాటిని సంబంధిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు. 'వికాస్ భీ.. ఔర్ విరాసత్ భీ' నినాదాన్ని మనసా, వాచా, కర్మణా పాటిస్తూ.. అభివృద్ధిపథంలో వెళ్తూనే వారసత్వానికి తగిన గుర్తింపునిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా నాటి నుంచి నిరంతరాయంగా కొనసాగుతున్న అతి తక్కువ నాగరికతల్లో భారతదేశం ఒకటి. అలాంటి భవ్యమైన మన చరిత్రను, నాగరిక విలువలను, మన కళలు, సంస్కృతిని, వారసత్వాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.

# రాష్ట్ర జిడిపిలో ప్రజా జీవితాలకు చోటేది ?




రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ఏమాత్రం దోహదం చేయడంలేదనేది స్పష్టమౌతున్నది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆర్థిక వ్యవస్థలో, ప్రజల జీవితాల్లో తీవ్ర సమస్యలు సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం చెబుతున్నట్లు పేదరికం, నిరుద్యోగం తగ్గక పోగా ఆదాయ అసమానతలు, జిల్లాల మధ్య అంతరాలు ఎక్కువవుతున్నాయి.వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ అత్యధిక మంది ప్రజల జీవితాలు మెరుగు పడకపోగా ఆహార పంటల నుండి భూమి వ్యవసాయేతర కార్యకలాపాలకు, పెద్ద పెట్టుబడులతో సాగయ్యే కార్యకలాపాలకు మార్పిడి జరుగుతున్నది. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి సమస్య జఠిలం అవుతున్నది. వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య కార్యకలాపాలు పెద్దపెద్ద పెట్టుబడులకు కేంద్రమౌతున్నాయి. సంపద కేంద్రీకృతమౌతున్నది.రాష్ట్రంలో పెరుగుతున్న రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (ఎస్‌జిడిపి)పై గత కొంత కాలంగా చర్చ నడుస్తున్నది. తమ ప్రభుత్వ విధానాల వల్లే జిడిపి వేగంగా పెరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది. అంతేకాక పెరుగుతున్న జిడిపి వల్ల రాష్ట్రంలో అభివృద్ధితో పాటు ప్రజా జీవనం అన్ని విధాలుగా మెరుగు పడుతున్నదని, పేదరికం, నిరుద్యోగం బాగా తగ్గిపోతున్నదని, ప్రాంతాల మధ్య అసమానతలు కూడా తగ్గుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సామాజిక, ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి రూ.13.17 లక్షల కోట్లకు చేరింది. రాష్ట్ర సగటు తలసరి ఆదాయం రూ. 2.19 లక్షలుగా నమోదయ్యింది. ఇది దేశ సగటు తలసరి ఆదాయం కంటే ఎక్కువగా కూడా ఉంది. దేశ జిడిపిలో రాష్ట్రం 8వ స్థానంలోను, దేశ సగటు తలసరి ఆదాయంలో 16వ స్థానంలో ఉంది. రాష్ట్ర జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 36.19 శాతం, పారిశ్రామిక రంగం వాటా 23.36 శాతం, సేవారంగం వాటా 40.45 శాతం ఉంది. ఈ మూడు రంగాల నుండి ఒక ఏడాదిలో వచ్చే ఆదాయాన్నే రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి అంటాం. ఈ అంకెలు, ప్రభుత్వ ప్రచారాన్ని బట్టి చూస్తే ఎవరైనా బోల్తా పడతారు. రాష్ట్రం బాగా అభివృద్ధి అవుతుందనే భ్రమల్లో పడతారు. కానీ రాష్ట్ర జిడిపిని లోతుగా పరిశీలిస్తే అభివృద్ధి ఎవరికి జరుగుతుందో? రాష్ట్రంలో సృష్టి అవుతున్న సంపద ఎవరి వరం అవుతున్నదో? రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల్లో జరుగుతున్న ఆందోళనకర పరిణామాలు అర్థమౌతాయి. ఎస్‌జిడిపి అంకెల బండారం బయట పడుతుంది.వ్యవసాయ రంగాన్నే చూద్దాం. వ్యవసాయ రంగం బాగా అభివృద్ధి అవుతున్నదని వ్యవసాయం మీద ఆధారపడ్డ వారి ఆదాయాలు బాగా మెరుగు పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నది. దీనికి రెండు ప్రధాన కారణాలను ప్రభుత్వం చూపుతున్నది. దేశ జిడిపిలో వ్యవసాయ రంగం వాటా బాగా పడిపోతున్నదని. ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం వ్యవసాయ రంగం వాటా పెరుగుతున్నదని, వ్యవసాయ రంగం వృద్ధిరేటు కూడా దేశానికి భిన్నంగా రాష్ట్రంలో ఎక్కువగా నమోదవుతున్నదని చూపుతున్నది. అంకెలు, ప్రభుత్వ ప్రకటనలు చూస్తే వాస్తవమేననే భావన కలుగుతుంది. కానీ లోతుల్లోకి వెళ్ళి విశ్లేషణ చేస్తే వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోవడంతో పాటు వ్యవసాయ రంగంలో పెట్టుబడి కేంద్రీకరణ వేగంగా పెరుగుతున్నట్లు మనకి అర్థమౌతుంది. రాష్ట్ర జిడిపికి వ్యవసాయ రంగం నుండి 2022-23లో రూ. 4.39 లక్షల కోట్లు సమకూరింది. అదే ఏడాది వ్యవసాయ రంగ వృద్ధిరేటు 13.18గా నమోదయ్యింది. వ్యవసాయ రంగంలో ఆహార పంటలు, ఉద్యాన పంటలు, పశు , చేపలు, రొయ్యలు, అటవీ సంబంధిత విభాగాలు ఉంటాయి. దీనినే ప్రాథమిక రంగం అని కూడా అంటారు.

వ్యవసాయం మీద ఇప్పటికీ రాష్ట్రంలో 62.17 శాతం మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో 25 శాతం మంది ఆహార పంటల మీదే జీవనం సాగిస్తుంటారు. వ్యవసాయ రంగంలో మిగిలిన వాటి మీద ఆధారపడే వారు చాలా తక్కువ మంది మాత్రవే. వ్యవసాయ రంగంలో గత ఏడాదిలో వచ్చిన సంపదను పరిశీలిస్తే అత్యధిక మంది ప్రజలు ఆధారపడ్డ ఆహార పంటల నుండి కేవలం 12.13 శాతం మాత్రమే సృష్టించబడింది. మిగిలిన ఉద్యానవనాలు 28.09 శాతం, పశు సంబంధిత ఆదాయం 32.06 శాతం, చేపలు, రొయ్యలు 25.29 శాతం, అటవీ సంపద నుండి 2.21 శాతం సమకూర్చబడింది. సుమారు 60 శాతం ఆదాయం వ్యవసాయ రంగంలో చేపలు, రొయ్యలు, పౌల్ట్రీ, ప్లాంటేషన్‌ల నుండి వస్తున్నదనేది స్పష్టమౌతున్నది. ఇంకా ఆశ్చర్యం కలిగించే అంశమేమంటే రొయ్యలు, చేపల చెరువుల నుండి రూ.1.11 లక్షల కోట్లు ఆదాయం వస్తే, ఆహార పంటల నుండి కేవలం రూ.54, 161 కోట్లు మాత్రమే వచ్చింది. అదే 2011-12లో చూస్తే ఆహార పంటల నుండి రూ.29.282 కోట్లు వస్తే చేపలు, రొయ్యల నుండి రూ.11,877 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చింది. గడిచిన పదేళ్ళలో వ్యవసాయంలో ఆహార ధాన్యాల పంటల కన్నా చేపలు, రొయ్యల సాగు ఆదాయం రెండు రెట్లు పెరిగింది. ఆహార ధాన్యలు పండించే రైతులు సుమారు 50.92 లక్షల మంది (కౌలు రైతులు మినహా) ఉండగా చేపల, రొయ్యల సాగు చేసే రైతులు కేవలం 61,682 మంది మాత్రమే ఉ న్నారు. అలాగే గత దశాబ్దం నుండి రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల టన్నుల చుట్టే తిరుగుతున్నది. తలసరి ఆహార ధాన్యాల వినియోగం బాగా తగ్గింది. ఆహార ధాన్యాలు పండించే భూమి ఈ కాలంలో 44 లక్షల హెక్టార్ల నుండి 39.59 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. మొత్తంగా చూస్తే వ్యవసాయ రంగంలో 85 శాతం ప్రజల ఆదాయాలు నామమాత్రంగా ఉన్నాయనేది స్పష్టమౌతున్నది. ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం కనిపించటం లేదు. వ్యవసాయ రంగం నుండి వచ్చే ఆదాయంలో అత్యధిక భాగం కొద్ది మందికి మాత్రమే వెళుతున్నది. ఈ పరిణామం వ్యవసాయ రంగంలో సంపద, భూ కేంద్రీకరణ, రైతులు, భూములు కోల్పోవటం వంటి చర్యలకు దారి తీస్తున్నది. ఫలితంగా అత్యధిక రైతాంగం సంక్షోభంలోనే కొనసాగుతున్నారు. ఈ వాస్తవ పరిస్థితిని ఎస్‌జిడిపి అంకెలు మరుగున పరుస్తున్నాయి. ఈ దుస్థితిలో గ్రామీణ ప్రజలు ఎక్కువభాగం కుటుంబ పోషణ కోసం పాడి పరిశ్రమను ముఖ్యమైన వృత్తిగా మార్చుకున్నారు. ఫలితంగా మన రాష్ట్రం పాల ఉత్పత్తిలో దేశంలో 5వ స్థానంలో నిలిచింది. ఇక పారిశ్రామిక రంగం చూస్తే రాష్ట్ర జిడిపిలో దీని వాటా క్రమంగా తగ్గిపోతున్నది. రాష్ట్ర విభజన అనంతరం 2013-14లో రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల వాటా 25.17 శాతం ఉంటే 2022-23కి 23.36కి పడిపోయింది. 2.83 లక్షల కోట్ల సంపద సృష్టి అయ్యింది. వస్తు తయారీ రంగం చూస్తే ఎదుగుబొదుగు లేకుండా జిడిపిలో 10 శాతం చుట్టే తిరుగుతున్నది. పారిశ్రామిక నిర్మాణ రంగం వాటా కూడా గత తొమ్మిదేళ్ళల్లో జిడిపిలో 9.53 శాతం నుండి 6.91 శాతానికి క్షీణించింది. పారిశ్రామిక రంగం మీద ఆధారపడ్డ జనాభా చూస్తే కేవలం 18 శాతానికి మించి లేరు. ప్రస్తుత ప్రభుత్వంతో పాటు గత తెలుగుదేశం ప్రభుత్వం కూడా రాష్ట్ర పారిశ్రామికీకరణ గురించి తెగ గొప్పలు చెప్పారు. ఐటీ హబ్‌లు, పారిశ్రామిక క్లస్టర్లు, గ్రోత్ సెంటర్లు, కారిడార్లు...ఎక్కువ భాగం నత్తనడకనే సాగుతున్నాయి. ఇక అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సుల పేర రూ.లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తున్నాయని ప్రకటనలు చేస్తున్నారు. కాని వాస్తవ పరిస్థితి తలకిందులుగా ఉ ంది. సహకార రంగంలోని చెక్కర, డెయిరీ వంటి పరిశ్రమలతోపాటు జూట్ మిల్లులు అనేకం మూతబడ్డాయి. ప్రభుత్వ పెట్టుబడులున్న పరిశ్రమలను, సహజ వనరులను కూడా ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేస్తూ భారీగా రాయితీలు ఇస్తున్నారు. పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ పెట్టుబడుల కల్పన స్తంభించిపోయింది. మూడోది సేవారంగం. ఈ రంగం వాటా కూడా రాష్ట్ర జిడిపిలో 2013-14 లో 44.61 శాతం ఉంటే 2022-23కి 40.45 శాతానికి క్రమేణా తగ్గుతూ వచ్చింది. మరో ముఖ్య మైన పరిణామం ఏమంటే సేవా రంగంలో మూడో వంతు ఆదాయం రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ రంగాల నుండి రావడం.2022-23లో సేవారంగం నుండి రూ.4.91 లక్షల కోట్ల సంపద సృష్టి అయ్యింది. ఇందులో రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ కార్యకలాపాల నుండి రూ.1.54 లక్షల కోట్లు వచ్చింది. ఈ రంగంలో అతి తక్కువ ఉపాధి అవకాశాలు మాత్రమే కల్పించబడతాయి. ఉపాధి అవకాశాలు తక్కువగా కల్పించబడే కార్యకలాపాల నుండి సేవా రంగానికి ఎక్కువ ఆదాయం వస్తున్నట్లు స్పష్టమౌతున్నది. ఫలితంగా రాష్ట్ర జిడిపిలో 40.45 శాతం వాటా కలిగిన సేవారంగం మీద కేవలం 20 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారు. ఈ రంగంలో సృష్టించబడుతున్న ఆదాయంలో అతి తక్కువ మాత్రమే వేతనాల రూపంలో ఈ రంగంలోని ప్రజలకు దక్కుతున్నాయి. ఈ రంగంలో సంపద కేంద్రీకరణ తీవ్రంగా ఉన్నట్లు రూఢ అవుతున్నది.రాష్ట్ర సగటు తలసరి ఆదాయం పెరుగుదలను కూడా అభివృద్ధిగా చూపించటం మరోటి. దేశ సగటు తలసరి ఆదాయం కంటే గత దశాబ్దం నుండి రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా కొనసాగటం వల్ల పేదరికం కూడా బాగా తగ్గిందనే ప్రచారం కూడా చేస్తున్నారు. కేంద్ర బిజెపి సర్కార్ సైతం తన విధానాల వల్లనే ప్రపంచంలో భారతదేశం 5వ ఆర్థిక వ్యవస్థగా రూపొందిందని గొప్పలు చెప్పుకుంటున్నది. కాని పోగుపడుతున్న జిడిపి లేదా సంపద ప్రజలకు కింది దాకా పున:పంపిణీ కావటం లేదు. పైన వ్యవసాయ రంగంలో పేర్కొన్నట్లు కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరణ జరుగుతున్నది. నయా ఉదారవాద విధానాలు ప్రారంభం నుండి బూర్జువా ఆర్థికవేత్తలు, పాలకులు చెప్పుకుంటూ వస్తున్న ట్రికిల్ డౌన్ సిద్ధాంతం ఆచరణలో పెద్ద డొల్లతనంగా మారింది.ఇక రాష్ట్ర సగటు తలసరి ఆదాయం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన చూస్తే 13లో 9 జిల్లాలు రాష్ట్ర తలసరి సగటు కంటే దిగువ స్థాయిలో ఉన్నాయి. కేవలం విశాఖపట్నం, కృష్ణా, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలు మాత్రమే రాష్ట్ర సగటు తలసరి ఆదాయం కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్నాయి. కొత్త జిల్లాల ఆధారంగా జిల్లాల తలసరి ఆదాయాలు ప్రభుత్వం విడుదల చేస్తే జిల్లాల మధ్య ఆర్థిక అసమానతలు, వెనుకబాటు ఎంత తీవ్ర స్థాయిలో ఉ న్నాయో మనకు అర్థమౌతుంది. పారిశ్రామిక రంగానికి విశాఖపట్నం, భోగాపురం, శ్రీ సిటీ వంటి కేంద్రాలు మాత్రమే ప్రధానమైనవిగా ఉ న్నాయి. చేపలు, రొయ్యలు, చెరువులు, పౌల్ట్రీ, ప్లాంటేషన్‌లకు కృష్ణా, పశ్చిమ గోదావరి, నెల్లూరు వంటి కొన్ని జిల్లాలు మాత్రవే కీలకంగా ఉన్నాయి. సేవారంగం కేవలం కొన్ని పెద్ద నగరాలకే పరిమితమై ఎక్కువ ఆదాయాన్ని జిడిపికి సమకూరుస్తున్నది. పెరుగుతున్న జిడిపి రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యకు ఏమాత్రం పరిష్కారం చూపడంలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగ రేటు 6.15 శాతంగా ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన లేబర్ ఫోర్స్ సర్వే 2020-21 తెలిపిన వివరాలు చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర జనాభాలో 48.4 శాతం ప్రజలు శ్రామికులుగా వివిధ పనుల్లో జీవనం సాగిస్తున్నారు. దేశంలో శ్రామిక భాగస్వామ్యం తక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఆంధ్ర రాష్ట్రం ఒకటిగా వుంది. 15-29 వయస్సు మధ్య చూస్తే అతి తక్కువ మంది అనగా పట్టణ ప్రాంతంలో 17 శాతం, గ్రామీణ ప్రాంతంలో 32.9 శాతం మాత్రవే ఉపాధి పొందుతున్నారు. పట్టభద్రులలో చూస్తే ప్రతి 10 మందిలో నలుగురు ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. మొత్తం చదువుకున్న నిరుద్యోగుల్లో 73 శాతం మంది పట్టభద్రులే. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లలో ఉద్యోగాల కోసం నమోదు చేసుకున్నవారు 16 లక్షల మంది ఉ న్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పేదలకు ముఖ్యమైన ఉపాధిగా ఉంది. ఇంజనీరింగ్ చదువుకున్న పట్టభద్రుడికి రాష్ట్రంలో కనీస స్థాయి వేతనం పొందగలిగే ఉపాధి లేదు. అత్యధిక మంది రాష్ట్రం వదిలి ఇరత రాష్ట్రాలకు పని కోసం వలస వెళ్తున్నారు. మరో పరిణామమేమంటే సంఘటిత రంగంలో ఉపాధి తగ్గిపోయి అసంఘటిత రంగం పెరుగుతున్నది. ఉపాధి కల్పనలో ప్రభుత్వ పెట్టుబడులు బాగా తగ్గిపోతున్నాయి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయటంలేదు. ఫలితంగా సంఘటిత రంగంలో ఉపాధి దారుణంగా పడిపోతున్నది. ప్రైవేటు రంగంలో కూడా సంఘటిత ఉపాధి నామమాత్రంగా మారింది. శ్రమ దోపిడి తీవ్రంగా ఉంది.

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల రాష్ట్ర ప్రజల అభివృద్ధికి ఏమాత్రం దోహదం చేయడంలేదనేది స్పష్టమౌతు న్నది. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో చోటుచేసు కుంటున్న పరిణామాలు ఆర్థిక వ్యవస్థలో, ప్రజల జీవితాల్లో తీవ్ర సమస్యలు సృష్టిస్తున్నాయి. ప్రభుత్వం చెబుతున్నట్లు పేదరికం, నిరుద్యోగం తగ్గక పోగా ఆదాయ అసమానతలు, జిల్లాల మధ్య అంతరాలు ఎక్కువవుతున్నాయి. వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ అత్యధిక మంది ప్రజల జీవితాలు మెరుగు పడకపోగా ఆహార పంటల నుండి భూమి వ్యవసా యేతర కార్యకలాపాలకు, పెద్ద పెట్టుబడులతో సాగయ్యే కార్యకలాపాలకు మార్పిడి జరుగుతున్నది. ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి సమస్య జఠిలం అవుతున్నది. వ్యాపార, వాణిజ్య, విద్య, వైద్య కార్యకలాపాలు పెద్దపెద్ద పెట్టుబడులకు కేంద్రమౌతున్నాయి. సంపద కేంద్రీకృతమౌతున్నది.

# 'భారతీయరత్నం' ఎన్టీఆర్ కు శతంజలి


దాసన్న గారి కృష్ణమూర్తి


**ఎన్టీఆర్ అనే మూడక్షరాలు తెలుగు గడ్డపై సామాన్యుడుగా పుట్టి, వ్యక్తిగా, నటుడుగా, సమాజ సేవకుడుగా, దేశభక్తుడిగా, తెలుగు వల్లభుడిగా, కథనాయకుడిగా, ప్రజానాయకుడు గా, తెలుగు నేలపై నడయాడి, మట్టివాసనలు పీల్చి, భారత పౌరుడిగా ఎన్టీఆర్ జీవనం, జీవితం, తపించి, తరించింది. తెలుగుతెరపై భారత ఇతిహాస, చరిత్ర రూపాల పునర్ముద్రికుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ విశిష్ట వ్యక్తిత్వం గురించి కొంత విభిన్న శైలిలో శత మహోత్సవాల ముగింపురోజున అభిమానిగా దాసన్నగారి కృష్ణమూర్తి సమర్పించు అక్షర నివాళులు...**

**ఎన్టీఆర్ గురించి :** అదొక పల్లెటూరు, ఆప్రాంతం దేశభక్తి, రాజకీయ చైతన్యం, వామపక్ష, నాస్తిక హేతువాద, సంస్కరణల, సాంఘిక, సాంస్కృతిక , కళా కేంద్రంగా విరాజిల్లుతున్న ప్రముఖ ప్రాంతం.. విజయవాడ, గుంటూరు, తెనాలి ప్రాంతాలకు కాస్త దగ్గిరలో వున్న నిమ్మకూరు అనే చిన్నపల్లెటూరు ఎన్టీఆర్ పుట్టినఊరు. అమ్మానాన్నలు కీ.శే.లు వెంకటరావమ్మ నందమూరి లక్ష్మయ్య చౌదరి, ఒక తమ్ముడు త్రివిక్రమరావు . వీరిది వ్యవసాయ కుటుంబం. అరకొర పొలం, దాంట్లోనే జీవనం కుటుంబం కష్టపడాల, పొలం పనులు చేయాల, కాస్తోకూస్తో పండించి, అమ్ముకొని, వచ్చిందాంట్లో ఇంట్లో అందరూ బతకాల. ఎన్టీఆర్ చదుకోటానికి ఆవూరిలో బడి లేదు, దగ్గర్లో ఎలాంటి అవకాశాలు లేవు. నిమ్మకూరులోనే వీధిబడిలో అక్షరాలు దిద్దటం మొదలు.. పట్టుదలగా విజయవాడ, గుంటూరు దాకా వెళ్లి బి.ఏ.. డిగ్రీ 1947 ఏప్రిల్ 11 తేదీన పూర్తి చేశారు. అప్పటికే అనగా 1944 మే నెల 21 న బసవతారకం గారితో వివాహం, ఎన్టీఆర్ చదువుకుంటూనే తమ్ముడు త్రివిక్రమరావుతో కలసి, చిన్న చిన్న వ్యాపారాలు మొదలెట్టి, లాభసాటి లేక మానుకోవడం జరిగింది. అయితే తాను 7 వ తరగతి నుండే పాలవ్యాపారం చేసేవాడు. డిగ్రీ అయ్యాక ఇక సహజంగానే ఉద్యోగ ప్రయత్నం, అందులో సబ్రిజిస్ట్రార్ గా ఉద్యోగం రావటం, అంతా బాగానే వుంది. కానీ ఒకవైపు అక్కడి ఆఫీసులో పద్ధతులు నచ్చక పోవటం, మరోవైపు సినిమాలలో అవకాశాల కోసం మరో ప్రయత్నం.. ఇలా ఉద్యోగం, సినిమాలు . 1947 లోనే అప్పటికే సినీ దర్శక ప్రముఖులు ఎల్వి ప్రసాద్ గారి అన్వేషణలో బి ఏ సుబ్బారావు గారితో విజయవాడ దుర్గా కళామందిర్ కు విచ్చేసినప్పుడు ఎన్టీఆర్ వెళ్లి కలవటం, మద్రాసుకు రమ్మని చెప్పటం జరిగింది. అలా సినిమా ప్రస్థానంలో నిర్మాత కృష్ణవేణమ్మ అంగీకారంతో, 1949 మనదేశం లో చిన్న వేషంతో తొలి అడుగులు. ఉద్యోగం వదలి, సతీమణి తారకమ్మ నగలు అమ్మిన డబ్బుతో మద్రాసు కు శాశ్వతంగా మకాం. ఇక్కడనుండి జీవితం నేర్పిన పాఠాల వల్ల ఆర్థిక క్రమశిక్షణ, జాగ్రత్తలు నేర్చుకున్నాడు. ఎంతో బాధ్యతగా ఎదిగాడు. నీళ్లు తాగి ఆకలి తీర్చుకున్నాడు, కాలినడకన స్టూడియోల చుట్టూ మైళ్ల కొద్దీ నడచి, అవకాశాల కోసం శ్రమించాడు. ఆడంబరాలకు, విలాసాలకు, అనవసర వినోదాలు, ఖర్చులకు దూరంగా ఉండేవారు. ఎంతటి క్లిష్టపరిస్థితిలో కూడా డబ్బుకోసం అప్పులు చేయడం, ఇతరులతో ఆర్థిక లావాదేవీలు చేసేవాడు కాదు. వచ్చిన దాంట్లోనే పొదుపుగా, అదుపుగా ఉండేవాడు.


కేవలం తన కష్టాన్ని నమ్ముకున్నాడు,

**ఇలా ఒక్కోమెట్టు దాటి పైకెదిగారు.**

ఎన్టీఆర్ కు ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం, దృఢసంకల్పం మెండుగా ఉండేవి. సంపాదన, అవకాశాలు వున్నప్పుడు కూడా ఊరకనే తినికూర్చోవటం తన 'లైఫ్ డిక్షనరీ' లోనే లేదు. తనకు ప్రమాదాలు జరిగినా, ఆరోగ్యం బాగోలేక పోయినా ఎప్పుడూ విశ్రాంతి ఎరుగని శరీరం. దిన, వార, రాజకీయ పత్రికలు చదవటం కానీ , రాజకీయ పార్టీలు, నాయకులు, సభలు, సమావేశాలు, వేడుకలు, పైరవీలకు వెళ్ళటం,పూర్తిగా దూరంగా ఉండేవారు. ఇలా ఎన్టీఆర్ సిద్ధాంతమే ఓప్రత్యేకం. ఎన్టీఆర్ ది అందమైన ముఖవర్చస్సు, ఉత్తమ విద్యార్థి, తెలుగు ప్రాంతీయ భాషాభిమాని, దేశభక్తి, ఆధునికత, శాస్త్రీయ, హేతువాద, కమ్యూనిజం, భారతీయ సంప్రదాయ, సంస్కృతి



సంస్కరణాభిలాషి, మహిళా పక్షపాతి, ప్రాంతీయ రంగస్థల నటుడు, సామాజిక ప్రయోజనం కోసం నాటకాలు ఆడేవారు, మంచి చిత్రకారుడు, అందమైన చేవ్రాలు, ఏక సంతాగ్రాహి. విద్యార్థి దశలోనే ఎన్.యే.టి నాటక సంస్థను ఏర్పాటు చేశారు. మిత్రులతో ఒకే లక్ష్యం అన్నట్లు నాటకాలు. ఎవరి ఖర్చు వారిదే అయినా, నాటకాల పట్ల ఎవరికీ వ్యాపార ధోరణి, లాభాపేక్ష లేదు. అన్నీ దేశ ప్రయోజనం కోసమే. అప్పుడు బ్రిటిష్ పరిపాలన కూడా. ఇక సినిమాలలో ఎన్టీఆర్ వ్యక్తిత్వానికి, అభిరుచులకు, సాంఘిక ప్రయోజనాలకు అనుగుణంగా సినిమా కథలు, అవి సాంఘికం, పౌరాణికం, చారిత్రాత్మకం, జానపదం, కళాత్మకం ఏవైనా, వాటిలో సన్నివేశాలు, పాత్రలు, పాటలు, సంభాషణలు, సందేశాలు తన అభిరుచికి ఏమాత్రం రాజీ పడకుండా, సాధారణ ధోరణికి భిన్నంగా, ఆలోచింప జేసేవిధంగా, తన సినిమాల నిర్మాణం ఉండేది. నిర్మాత, దర్శకులు, సాంకేతిక నిపుణుల ఎంపిక, అన్నింటిలో పట్టు ఉండేది. ఆహారం మొదలు ఆహార్యం వరకూ, అన్నీ విభిన్నమే. తానే ఓ పరిశీలకుడు, పరిశోధకుడు, విమర్శకుడు, అన్నిటా ప్రావీణ్యుడు. ఇవన్నీ తన స్వంత చిత్రాలలో మరింతగా ఉండేది, బయటి నిర్మాతలకోసం వ్యాపార విలువలతో పాటు కొంత తన శైలి, తన సిద్దాంతం ఉండేలాగా, సామాన్య, అతి సాధారణ ప్రేక్షకులను ఆకట్టుకునే వినోదం, విజ్ఞానం ఆకర్షణలతో సినిమా చూసేవారు తన సినిమాలు చూస్తున్నంత సేపు ఏ ఊహల్లోనో, తేలిపోయే విధంగా, సినిమా ఉండేలాగ చూసుకునేవాడు. ప్రత్యేకించి, ఎన్టీఆర్ దినచర్యలు ఉదయం 3 గంటలకే మొదలైతే, కాలకృత్యాలు, వ్యాయామం, మసాజ్, స్నానం, పూజ, భోజనం, నిర్మాతలతో చర్చలు, తర్వాత అభిమానులతో కలవటం, ఇతర సందర్శకులతో మాట్లాడేవారు, ఇంట్లోనే మేకప్ వేసుకుని, షూటింగ్ కు బయలుదేరు నపుడు, భూతరాజు వచ్చి దిష్టి తీయటం, శ్రీమతి ఎదురురాగా, సీతా రాములు విగ్రహాలకు నమస్కరించి, తానే డోరు తెరచుకుని కారులో కూచోగా, భూతాలరాజు టెంకాయ కొట్టితే, ఆ కారు కదిలేది. ఇదంతా దినచర్య, అయితే తనకంటే ముందుగా తన చైర్, ఇతర వస్తువులు షూటింగ్ ప్రదేశానికి చేరేవి. అంటే రామారావు గారు షూటింగ్ కు వస్తున్నారని ఒక సమాచారం లాంటిది. సినిమా షూటింగ్ లో నిర్మాత దర్శకులతో ఎలాంటి జోక్యం చేసుకునే వారుకాదు. తానెంతటి సీనియర్ గొప్ప హీరో అయినా సరే ఇతర చిత్రాలకైతే దర్శకుడు చెప్పినట్లే విని నటించేవారు. పౌరాణిక చిత్రాల షూటింగ్ లో పాత్రలను బట్టి నియమ, నిష్ఠలు, నిబంధనలను కఠినంగా పాటించే వారు. ఉదా : రాముడు, కృష్ణుడు వంటి దేవతల పాత్రకు వేసేటప్పుడు పూర్తిగా శాఖహార భోజనం, నేలపైనే నిద్ర, ఇక సూయోధన, రావణ వంటి ప్రతినాయక పాత్రలప్పుడు సుష్టుగా మాంసాహార భోజనం చేసేవారు. సినిమా రంగంలో తొలి పారితోషికం 250/- తో మొదలెట్టి, నెలకు కేవలం 500- జీతం అగ్రిమెంటు మీద విజయా వారి బ్యానర్ లో పనిచేశారు. అక్కడనుండి 'ల' కారాలు దాటి 'కో' వరకూ అత్యధిక పారితోషికం తీసుకున్న ఏకైక హీరోగా రికార్డు సృష్టించారు. సినీరంగంలో కేవలం ఒక హీరో, నటుడుగానే కాదు, బహుముఖ పాత్రలు పోషించారు. నటనకు భాష్యం, నటుడుకి అభిమాన సంఘాలు, సినిమాలకు మర్షియల్ హిట్లు, ఇండస్ట్రీ రికార్డులు ఎన్టీఆర్ తోనే మొదలై తారాస్థాయికి చేరటం విశేషం. ఎన్టీఆర్ కథ, స్క్రీన్ ప్లే, ఆర్ట్, మేకప్, ఎడిటర్, నిర్మాత, దర్శకుడుగా, ద్విపాత్రలు, త్రిపాత్రాభినయం, పంచపాత్రలతో ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రపంచ సినిమా చరిత్రలోనే చరిత్ర కారుడు. ఇంకెవ్వరూ లేరు, మరెవ్వరూ రారు, ఇక సినిమా షూటింగ్ అంటే, లైట్ బాయ్ నుండీ నటినట దర్శక నిర్మాతలంతా, ఉదయమే ఒక్కనిమిషం ఆలస్యం కాకుండా సెట్ కు హాజరు కావలసిందే. నిర్మాత ఎంత చిన్నవాడైనా సరే లేచి నమస్కారం చేసి గౌరవించటం ఒక పద్ధతిగా , ఎందుకంటే నిర్మాతలే సినిమా యూనిట్ కు ఆధారం, వారిచ్చే పారితోషికం తోనే కదా పరిశ్రమ బాగుండేది అని నమ్మేవాడు. తన పారితోషికం కొంత అడ్వాన్సుగా, మిగతాది అగ్రిమెంట్ ప్రకారం ఖచ్చితంగా తీసుకునేవారు. ఏ కారణాల చేతనైనా అడ్వాన్సు ఇచ్చిన నిర్మాత, ఆ సినిమా వాయిదా పడినా, ఆగిపోయినా తిరిగి తీసుకున్న అడ్వాన్సు వాపసు ఇచ్చే అలవాటు లేదు కానీ అవసరం అనుకుంటే మళ్ళీ డేట్స్ ఇచ్చి, మరో సినిమాలో నటించేవారు. అలా నిర్మాతల బాగు కోరేవారు. వారికి ఎలాంటి, నష్టం, కష్టం కలిగించేవారు కాదు. కాల్షీట్ ప్రకారం అనుకున్న డేట్స్ కంటే ముందుగా సినిమా నిర్మాణం పూర్తి అయ్యేందుకు సహకరించే వారు. అంతేగాకుండా తనవద్ద పనిచేసే సాంకేతిక నిపుణులకు కాల్ షీట్లు



ఇచ్చి సినిమా నిర్మాణానికి, తగిన సహాయ సహకారాలు అందించి, నిర్మాణం పూర్తి చేసేవారు. షూటింగ్ విరామంలో మహిళా నటీమణులతో, ఇతర సినిమా వారితో పిచ్చపాటీ కబుర్లు, అనవసర చర్చలతో కాలక్షేపం చేయటం అలవాటు లేదు. తన సినిమా షూటింగ్ పూర్తి అయ్యాక, పౌరాణిక సినిమాలో తాను ధరించిన ఆభరణాలు, దుస్తులు, చేతిరుమాలు వరకూ నిర్మాతను అడిగి ఇంటికి తీసుకెళ్లేవారు. ఎందుకంటే "ఎన్టీఆర్ మ్యూజియం" ఏర్పాటు చేసి, రేపటి తరాలకు సినిమా ద్వారా భారతీయ సంస్కృతి చిహ్నాలుగా, పౌరాణిక, జానపద చిత్రాల ఆభరణాలు, దుస్తులు ఇతర వస్తువులు అందులో ప్రదర్శనకు ఉంచాలనే కోరిక ఉండేది. ఎన్టీఆర్ చాలా గంభీరంగా, రిజర్వుడు గా వుంటారు, సన్నిహితులు, ఆత్మీయులతో మాత్రం చాలా ఫ్రీ గా ఉండేవారు. పిల్లలతో ఆడుకోవటం బాగా ఇష్టం. తన మనసు చిన్నపిల్లాడి లాంటిది. నచ్చితే వారికోసం ఏమైనా చేయటం లేదా వారేం తప్పుచేసినా పట్టించు కునేవారు కాదు. ఎందరో కథనాయికలు, ఇతర ప్రముఖులను చిత్ర సీమకు పరిచయం చేశారు. ఫెయిల్యూర్ దర్శకులు, సంగీతం, పాటలు, మాటల రచయితలు, ఫోటోగ్రఫీ, హీరోయిన్లకు, కొత్త వారికి అవకాశాలు ఇచ్చేవారు. అన్ని విభాగాల్లో పట్టున్నవారు ప్రపంచ సినిమా చరిత్రలో ఎన్టీఆర్ ఒక్కరే. సినిమా రంగంలో ఎన్ని రాజకీయాలున్నా, వాటికి భిన్నంగా వ్యవహరించేవారు. అయితే ఒక్కసారి తనకు ఎవరైనా నచ్చితే వారేం చేసినా, చివరి దాకా వారితో స్నేహం కొనసాగించేవారు. తన సినిమా భవిష్యత్ కు ఎన్ని రకాల అవరోధాలు సృష్టించినా, సునాయాసంగా ఎదుర్కొనేవారు. మొండితనం, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నమ్మకం, ప్రతిభ, తనమీద తనకు ఎక్కువ. ప్రయోగాలు చేయటం, భిన్నశైలిని అనుకరించటం, ఎన్టీఆర్ కు బాగా ఇష్టం. ఇక సినిమాల్లో పాత్రలు చూస్తే, తాను బికారిగా, మహారాజుగా, రారాజుగా, దేవుడిగా, రైతుగా, కూలిగా, డాక్టరు, కలెక్టరు, లాయరు, జడ్జి, పోలీస్, మిలిట్రీ ఆఫీసర్, విప్లవకారుడుగా నటిస్తే ఆపాత్రల్లో ప్రేక్షకులు లీనమయ్యేవారు. ఒక తండ్రి, తాత, అన్నా, తమ్ముడు, బాబాయి, మామయ్య, కొడుకు, భర్త, అల్లుడు, మరిది, బావ, స్నేహితుడు ఇలా నిజమైన పాత్ర లో కనిపించేవారు. అంతేనా రాముడు, కృష్ణుడు, రారాజు, రావణబ్రహ్మ, వెంకటేశ్వరుడు, శివుడు, యముడు, భీష్మ, భీమ,కర్ణ, అర్జున, బృహన్నల, కీచక, ఇంద్రజిత్ వంటి పురాణ పాత్రలు, వాల్మీకి, బ్రహ్మర్శి, వేమన, వీరబ్రహ్మం, రామానుజ, శంకరాచార్య, గౌతమబుద్ధ, వివేకానంద, వంటి కారణజన్ముల పాత్రలు, శ్రీనాథ, చాణుక్య, శివాజి, నేతాజీ, అల్లూరి, కట్టబ్రహ్మన, అశోక, బ్రహ్మనాయ,కృష్ణదేవరాయ,చంద్రగుప్త, హరిశ్చంద్ర,దుష్యంత వంటి చారిత్రాత్మక పాత్రధారిగా,ఎద్దుల బండి, లాగుడు బండి, సైకిల్, రిక్షా, టాక్సీ, లారీ వాలాగా, కర్రసాము, కత్తిసాము, కుస్తీ, గుర్రపుస్వారీ, వస్తాదు, యుద్దాలతో థియేటర్లలో జనంలో ఈలలు, కేరింతలే. ఆఖరు దశాబ్దంలో మారిన ట్రెండుకు తగ్గట్లు పాటలు, స్టెప్పులు, డైలాగ్స్, కామెడీ తో కలెక్షన్ ల కనక వర్షం కురిపించాడు. 300 పైగా చిత్రాలు, వేశాలు, మారువేశాలు, విభిన్న వేశాలు కలిపి 350 పైగా పోషించి, తెలుగు, తమిళ, హిందీ, బెంగాలీ, ఒరియా, కన్నడ, గుజరాతి ఇతర భాషా చిత్రాల్లో నటించి, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర పురస్కారాలందుకుని, ఉచ్ఛ స్థితిలో ఉండి, స్వచ్ఛందంగా 60 ఏళ్ళ వయసులో సినిమాలు చాలించి, ఇప్పటిదాకా తనను ఆదరించి ఇంతటి వాణ్ణి చేసిన ప్రజలకు సేవచేసి, వారి ఋణం తీర్చుకోవాలను కున్నారు. అంతే, 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో 'తెలుగు దేశం ' పార్టీ స్థాపించాడు. అనూహ్యంగా రాష్ట్రాధినేత కావటం, పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి, సంస్కరణలు తెచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చుతు, అన్ని వర్గాల వారికి అవినీతి రహిత సుభిక్ష పాలన, మహిళలకు ప్రత్యేకంగాఅన్నింట్లో సమాన భాగస్వామ్యం కల్పించి చరిత్ర తిరగరాశారు ఎన్టీఆర్.

ఎన్టీఆర్ కళామతల్లి 'పుత్రరత్నం', తెలుగుజాతి 'భాషారత్నం', సమాజ దేవాలయంలో 'ప్రజారత్నం', భారతీయ 'నటరత్నం', అనితరసాధ్య 'విశ్వ సినీ రత్నం', వీటన్నింటి సమ్మిళితమే "నభూతో నభవిష్యతి' అనే "భారతీయరత్నం" , సర్వజనప్రేక్షక బాంధవుడు ఎన్టీఆర్.


**ఇంతటి బహుముఖప్రజ్ఞా వంతుడికేనా**

'దాదా సాహెబ్ ఫాల్కె' సినిమా వారసత్వ పురస్కారంతో ఇంకా గౌరవించ లేదంటే...ఏమనుకోవాలి? ఎన్టీఆర్ అంటే "నిష్కల్మషసినిరాజకీయ ప్రజారాధ్య జ్ఞానపుత్రుడు"గనుకనే ఎన్టీఆర్ కు భారత సర్వోన్నత పీఠాధిపతులచే "విశ్వవిఖ్యాత నటసార్వభౌమ","అభినవ రామరాయ" సత్గౌరవ బిరుదాంకితులు, సద్భారతీయుడు నందమూరి తారక రామారావు. శతమహోత్సవవేళ ఎన్టీఆర్ కు "భారతరత్న"తో 'శతంజలి' నివాళిగా ప్రభుత్వం ప్రకటిస్తే భరతమాత ప్రభవిస్తుంది, తెలుగునేల ప్రణమిళ్ళుతుంది. విశ్వఖ్యాతి రెపరెప లాడుతుందని కలం కళాకాంక్ష.

**ఆకృతం : దాసన్నగారి కృష్ణమూర్తి**
**అర్పితం : శకపురుషుడు ఎన్టీఆర్ కు**

# బలమైన సీట్లపై జనసేనాని గురి

విజయవాడ, మే 27, : జనసేన అధినేత పవన్ కల్యాణ్ .. రెండు రోజుల నుంచి మంగళగిరి పార్టీ ఆఫీసులో ఉన్నారు. జనసేన పార్టీ ఆఫీసులో నూతన భవనం ప్రారంభోత్సవం చేశారు. గురువారం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న ఆయన పార్టీ కీలక నేతలతో పెద్దగా మాట్లాడటం లేదు. కానీ కొన్ని సర్వే సంస్థల ప్రతినిధులతో సమావేశం అయినట్లుగ జనసేన వర్గాలు చెబుతున్నాయి. తెలుగుదేశం పార్టీతో పొత్తు ఖాయమని పవన్ ఇప్పటికే ప్రకటించారు. అధికారికంగా రెండు పార్టీలు ఇంకా పొత్తులపై కలసికట్టుగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం.. కలసి పోటీ చేసి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలనుకుంటున్నారు. బలం ఉన్న చోట్లనే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. జనసేనకు ఏ ఏ స్థానాల్లో బలం ఉందో తేల్చుకునేందుకు ఆయన కొన్ని సర్వే సంస్థలకు బాధ్యతలు అప్పగించినట్లుగా తెలుస్తోంది. ఖచ్చితంగా పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిచేందుకు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జనసేనకు గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. స్థానిక ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. తాజాగా సర్వేల్లో వస్తున్న ఫలితాలను బట్టి.. తెలుగుదేశం పార్టీ దగ్గర సీట్ల కోసం ప్రతిపాదనలు పెట్టనున్నట్లుగా చెబుతున్నారు. సర్వే సంస్థలు ఏం చెప్పాయన్నదానిపైనా స్పష్టత లేదు. సర్వేలు నిజాయితీగా ఉండాలని.. బలాన్ని బట్టే జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన వర్గాలకు పవన్ స్పష్టం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ సారి ఎక్కడి నుంచి పోటీ చేయబోతున్నారన్నదానిపైనా స్పష్టత లేదు. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక నుంచి పోటీ చేశారు. రెండు స్థానాల్లో పోటీ చేయడం వల్ల అక్కడ గెలుస్తారులే అని భీమవరం వాసులు.. భీమవరంలో గెలుస్తారులో అని గాజువాక వాసులు అనుకుని ఓటింగ్ తగ్గించడంతో ఆయన రెండు చోట్ల రెండో స్థానానికే పరిమితం అయ్యారు. తెలుగుదేశం పార్టీ తపున కూడా ఆ రెండు చోట్ల అభ్యర్థులు భారీగా ఓట్లు సాధించారు. ఈ క్రమంలో రెండూ పొత్తులతో పోటీ చేస్తే.. ఎక్కడ పోటీ చేసినా పవన్ కు భారీ మెజార్టీ వస్తుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే అదే చోట నుంచి పోటీ చేస్తారా లేకపోతే.. మారుతారా అన్నది తేలాల్సి ఉంది. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పార్టీ



నేతలతో చర్చించేందుకు పవన్ కల్యాణ్ ఇష్టపడటం లేదని చెబుతున్నారు. ఆ విషయాలను తనకు వదిలేయాలని చెబుతున్నారు. తన నిర్ణయాన్ని శిరసావహించేవారే పార్టీ నేతలని.. వ్యతిరేకించేవారిని పట్టించుకోనని ఆయన చెబుతున్నారు. జనసేన పార్టీని వచ్చే ఎన్నికల్లో బలమైన పార్టీగా.. అసెంబ్లీలో కీలక స్థానంలో ఉండేలా చూసుకోవాలని పవన్ కల్యాణ్ పట్టుదలగా ఉన్నారు.

## జాబ్ సెమినార్ వాల్ పోస్టర్ విడుదల



లక్షెట్టిపేట, మే 27, ప్రజాపాలన: జాబ్ సెమినార్ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట్ ఎస్. ఐ. ఎస్. లక్ష్మణ్ శనివారం అన్నారు. అనంతరం జాబ్ సెమినార్ వాల్ పోస్టర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీట్సల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం లక్షెట్టిపేట్ లోని కళాంజలి ఏసీ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9:30 గంటలకు జాబ్ సెమినార్ ఉంటుందని అన్నారు. మంచిర్యాల పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం శిక్షణ కోరకు ఇంటర్మీడియట్ డిగ్రీ పాస్ ఫెయిల్ అయిన వారు కూడా అర్హులే వెంటనే రిజిస్ట్రేషన్ కోసం పూర్తి వివరాలకు అరవింద్ కోలా ఫోన్ నెంబర్ 9000694173 ను సంప్రదించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్సల్ సాఫ్ట్ సొల్యూషన్స్ సంస్థ సిఈఓ ఫౌండర్ దుంపల సన్నీ అడ్లూరి మధుకర్ దుంపల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ కమిటీలు రద్దు



మంచిర్యాల టౌన్, మే 27, ప్రజాపాలన: మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ నయీం పాషా జిల్లా సీనియర్ నాయకులు నల్ల నాగేంద్ర ప్రసాద్ లు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ అత్యంత తక్కువ సమయంలో నేషనల్ పార్టీగా అవతరించిన ఆమ్ ఆద్మీ పార్టీ దేశ వ్యాప్తంగా విస్తరిస్తుందని అందులో భాగంగా మంచిర్యాల జిల్లా లో మూడు నియోజక వర్గాలలో నూతన కమిటీలు త్వరలో వేయనున్నట్లు అవినీతి రహిత సమాజం కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా స్వాగతం పలుకుతుందాని అన్నారు. జిల్లా లో ఉన్న ప్రధాన పార్టీలు వారు ఎమ్మెల్యే కావాలనే ఆశే తప్పా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం కోసం పట్టించుకునే నాయకుడు కానీ పార్టీలు కాని లేవని ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం కేవలం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్తుంది అని ప్రజలందరూ తమ మద్దతను ఆమ్ ఆద్మీ పార్టీకి తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొంటూ రాజేందర్ నల్లపు సంతోష్ దాసరి శ్రీకాంత్ చింతకింది తిరుపతి మేకల శ్రీనివాస్ దొరిశెట్టి విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ 88 వ వర్ధంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, మే 27, ప్రజాపాలన: ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ 88 వ వర్ధంతి వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణం లో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఐక్య వేదిక కో ఆర్డినేటర్ పలిగిరి కనకరాజు మాట్లాడతు మన కోసం మన భవిష్యత్ కోసం తన కన్నపిల్లల ప్రాణాలు పోతున్న కూడా అంబేద్కర్ ని గొప్ప చదువులు చదివించిన మాతృమూర్తి మాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారపల్లి రాజయ్య బంగారు ప్రసాద్ గుడుపు నాగరాజు చిలువెరు వెంకటేష్ వడ్డాది ప్రసాద్ కన్నూరి నరేష్ బంగారు లక్ష్మణ్ రేనికుంట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లను సత్కరించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 26 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగం గా వాలంటీర్లకు ప్రభుత్వం ప్రకటించిన సేవా పురస్కా రాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు ప్రధానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థతో ప్రజల ఇళ్ల ముంగిటకే పాలన చేరువ అయిందన్నారు. జగనన్న సంక్షేమ పథకాలకు సాధకులు వాలంటీర్లేనని, క్షేత్రస్థా యిలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అజరామరం అని తెలిపారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సై తం పణంగా పెట్టి వాలంటీర్లు సేవలందించారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. గత వాలంటీర్లు అందిస్తున్న సేవలను గుర్తించి వైయస్ జగన్ ప్రభుత్వం వారిని సే వా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా ల పేరుతో పురస్కా రాలు అందజేసి వారిని గౌరవిస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డై రెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఎంపీపీ అరిగెల సుంద రమ్మ, వైస్ ఎంపీపీలు ఆకుల రంగా, అన్నంపిచ్చయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోఆర్డి పద్మజ్యోతి, స ర్పంచ్ రవి కిరణ్ రెడ్డి, ఐలపోగు రాంబాబు, చిరు మా మిళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మే 26 ప్రజాపాలన ప్రతినిధి: మండ లం లోని కీసర గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ .10 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిం చనున్న సీసీ డ్రైనేజ్ ల నిర్మాణ పనులకు శాసన స భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శని వారం శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అవ కాశం ఇచ్చిన ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మౌలిక వసతుల క ల్పనకు వైయస్ జగన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని చెప్పారు. గ్రామాల్లో రైతు భరోసా కేం ద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాలు, జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్ల ఏర్పాటు, పిఎసిఎ స్ భవనాలు, వాలంటీర్ల ద్వారా సేవలు అందించటం తో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. కీసర గ్రా మంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్క రిస్తామని తెలిపారు. సీసీ డ్రైనేజీల నిర్మాణ పనుల లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు హయంలో గ్రా మాలు అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యానికి గురయ్యా యని చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పే రం నర్సమ్మ, ఎంపీపీ మలక్ బషీర్, జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, నాయకులు పరిటాల రామకోటే శ్వ రరావు, ఉప సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొ న్నారు .

## పార్టీకి 10 లక్షల విరాళం అందించిన కొవ్వలి



నరసాపురం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు శనివారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొవ్వలి రామ్మోహన్ నాయుడు 10 లక్షల రూపాయలను తెలుగుదేశం పార్టీకి విరాళంగా ప్రకటించి మహానాడు వేదికపై పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గత సంవత్సరం ఒంగోలులో నిర్వహించిన మహానాడు వేడుకలలో పార్టీకి 10 లక్షల రూపాయలను, గత కొద్దికాలం క్రితం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంపై వైసీపీ మూకల దాడి అనంతరం విరాళంగా 2 లక్షల రూపాయలను కొవ్వలి రామ్మోహన్ నాయుడు విరాళంగా అందించడం తెలిసిందే. ఈ సందర్భంగా తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కింజరాపు అచ్చంనాయుడు తదితరులు కొవ్వలి రామ్మోహన్ నాయుడుకు అభినందనలు తెలిపారు.

## దాహార్తి తీరుస్తున్న కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్



కాకినాడ, ప్రజా పాలన ప్రతినిధి: జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో కాకినాడ కలెక్టరు కార్యాలయంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి నెల రోజులు పైబడి దాహార్తులకు వేసవితాపం నుండి ఉ పసమనం కల్పిస్తున్నారు. శనివారం ప్రచండ భానుడు ఉగ్రరూపం దాల్చడంతో చలివేంద్రానికి ప్రజలు బారులు తీరారు. వీరికి మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామచంద్ర రాజు,న్యాయవాది రాగాల శివ,కాకినాడ వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ గంగా పాత్రుని శ్రీనివాస్ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే జర్నలిస్టులు అంజిబాబు,గుండు శ్రీనివాస్, వాసు పెద్ద ఎత్తున హాజరైన వృద్ధులకు,పోలీసులకు మజ్జిగ పంపిణీ చేసారు.

## రమాబాయి అంబేద్కర్ ను విశ్వ మాతగా గుర్తించాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి : భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. శనివారం రాజమహేంద్రవరంలోని గోకవరం బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ అధినేత కొల్లి వెంట నరసింహ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామా బాయి అంబేద్కర్ ఆదర్శ గృహిణిగా ఆమె చరిత్ర చిరస్మరణీయం అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికోద్యమానికి ఊపిరులూదిన మహోన్నత ఆశయధారిణి మాతా రమాబాయి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ను ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దార్శనికుడు గా తీర్చదిదడంలో ఆమె త్యాగం మరువలేనిదని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఒక్కొక్క మెట్టు పైకి వెళ్ళడం వెనుక మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగం ఉందన్నారు. దాని గుర్తుగా బాబాసాహెబ్ అద్భుత రచన థాట్స్ ఆన్ పాకిస్థాన్ పుస్తకాన్ని రమాబాయి కి అంకిత ఇచ్చారని అన్నారు. 9 సంవత్సరాలకే బాబాసాహెబ్ వివాహం వలన చదువుకు దూరమైతే ఆమెను చదివించడానికి బాబాసాహెబ్ ఎంతో కృషి చేసారని తెలిపారు . తన ఐదుగురు పిల్లల్లో నలుగురిని కోల్పోయి కడుపుకోతకు, అనారోగ్యానికి, గురై ఆర్థిక ఇబ్బందులను మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని భారతీయ ప్రజలంతా తన బిడ్డలే అని మాతా రమాబాయి భావించారని వివరించారు. జ్ఞానానికి ప్రతీక అయినా రమాబాయి త్యాగాన్ని గుర్తించి ఆమెను విశ్వ మాతగా గుర్తించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘాల నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దారా ఏసు రత్నం, కుమార్ బాబు, గెద్దం సత్య నారాయణ,పాలుమాటి బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే అద్భుత ఫలితాలు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, మే 27 (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యార్థులు ఇష్టపడి చదివితే అద్భుత ఫలితాలు సాధిస్తారని తద్వారా ఉన్నత స్థితికి చేరుకుంటారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పదవతరగతి పరీక్ష ఫలితాలలో వీరవాసరం మండలానికి చెందిన కొణితివాడ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి యరకరాజు భాస్కర వెంకటవర్మ 571 మార్కులు సాధించి మండలంలో ప్రథమంగా నిలిచాడు. ఈ సందర్భంగా వర్మను స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుని చదువుకోవాలని సూచించారు. క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్య సంపాదించాలని తద్వారా క్రీడారంగం ద్వారా కూడా విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కోసం వేల కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని నాడు నేడు పథకంలో ప్రతి స్కూలును జాతీయ స్థాయి ప్రమాణాలతో అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదని అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన, జగనన్న విదేశీ విద్యాదీవెన, విద్యా కానుక వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కాబట్టి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మంచి ర్యాంకులు సాధించి బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉ పసర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యద్దనపూడి మాదిగ యువకుడు మున్నంగి వీరయ్య పై దాడి చేసిన అగ్రకులం వారిని అరెస్టు చేయాలి



బాపట్ల జిల్లా .యద్దనపూడి .మే 27 ( ప్రజా పాలన ప్రతినిధి.): యద్దనపూడి గ్రామ మాదిగ యువకుడు మున్నంగి వీరయ్య పై దాడి చేసిన అగ్రకుల కమ్మ దురహంకారి యామల సాంబయ్య అతని అనుచరులను అరెస్టు చేయాలని, యద్దనపూడి గ్రామ మాదిగలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి, కుల నిర్మూలనా పోరాట సమితి డిమాండ్.బాపట్ల జిల్లా యద్దనపూడి గ్రామంలో జగన్ ప్రభుత్వ బియ్యం పంపిణీ ఆపరేటర్ గా పనిచేస్తున్న మాదిగ యువకుడు మున్నంగి వీరయ్య బియ్యం పంచడానికి పోలూరు గ్రామం వెళ్ళాడు మాదిగలు బియ్యం పంచితే మేము తీసుకోవాలని గ్రామానికి చెందిన అగ్రకుల కమ్మ దురహంకారి యామల సాంబయ్య అతని అనుచరులు మున్నంగి వీరయ్య పై విచక్షణారహితంగా దాడి చేసి కులం పేరుతో దూషించారు. పోలీసులు sc,St act కేసు నమోదు చేశారు. వీరయ్య ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. మరుసటి రోజు మార్టూరు సూర్య డాబా లో సాంబయ్య అతని అనుచర గణం మాదిగ నా కొడుకులను వాళ్ళ పీచమణిచామని అందరం కలిసి పార్టీ చేసుకుందామని ధాబాలో మద్యం సేవించి చిందులు వేశారు. మాదిగ పల్లెలోని యువకులకు ఈ విషయం తెలిసి సూర్యాదాబా వద్దకు వెళ్లి వీరయ్య పై దాడి చేసిన అగ్రకుల కమ్మ దురంకారులపై ప్రతిఘటన దాడి చేశారు. ఈ దాడిలో సాంబయ్య గాయపడ్డాడు. ఇదే అదునుగా భావించి సాంబయ్య అతను అనుచరులు వైసిపి నాయకుల అండదండలతో మాదిగ పల్లె మీద పడి దాడి చేయడానికి కుట్రపన్నారు. సాంబయ్య అతని గ్యాంగ్ మీద దాడి చేసిన మాదిగ పల్లె మాదిగ పల్లెలోని పదిమంది యువకులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ లునమోదు చేయడం, పల్లె మీద పడి కమ్మలు దాడి చేస్తున్నారని పల్లెలోని పదిమంది యువకులు ఊరు విడిచి పారిపోయారు. వీరిలో ముగ్గురు పోలీసులకు లొంగిపోయారు. గత ఎన్నికల్లో ఏ పార్టీకైతే మాదిగలు తమ శక్తి యుక్తులను ధారబోసి జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారో అదే ప్రభుత్వంలో ఉ న్న కమ్మ కులదురహంకార శక్తులు దాడి చేస్తే ప్రభుత్వంలోని పెద్దలు నియోజకవర్గ ఇన్చార్జి ఆమంచి తో సహా అగ్రకుల శక్తులకే అండదండలందిస్తున్నారు. ఏ అండలేని మాదిగలు ఊరు విడిచి వెళ్లి ఎప్పుడు పల్లె మీద దాడి చేస్తారా అని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. గ్రామంలో ఆత్మగౌరవ చైతన్యంతో బ్రతుకు తున్న మాదిగలు ఎంపీపీ,వైస్ ప్రెసిడెంట్ స్థాయిలో ఎదగడం బియ్యం పంపిణీచేయడం ఓర్వలేని కమ్మకుల దురంకారం ఈ దాడులకు పాల్పడింది. జగన్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసిన మాదిగలు గ్రామం విడిచి పారిపోయి బిక్కుబిక్కుమంటుంటే, ఇదే పార్టీలో ఉన్న కమ్మదురహంకార శక్తులు పల్లె మీద దాడి చేయడానికి గ్రామంలో నుండేకుట్రలు పన్నుతున్నారు. ఇప్పటికైనా వీరయ్య పై దాడి చేసిన సాంబయ్య అండ్ గ్యాంగ్ ను అరెస్టు చేయాలని, యద్దనపూడి గ్రామ మాదిగలకు రక్షణ కల్పించాలని జగన్ ప్రభుత్వాన్ని కుల నిర్మూలనా పోరాట సమితి డిమాండ్ చేస్తుంది. ఈ సంఘటనపై 26. 5 .2023న యద్దనపూడి గ్రామాన్ని సందర్శించి నిజనిర్ధారణగా బాధితులైన మున్నంగి వీరయ్య కుటుంబాన్ని, మాదిగలను విచారించి వాళ్లకు అండగా ఉంటామని భరోసానిచ్చింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ, సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు,ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఓర్సు శ్రీనివాసరావు ,కార్యవర్గ సభ్యులు ఏ రాంబాబు , బ్రహ్మయ్య, పి. ప్రసాదు, జయమ్మ, మాదిగ దండోరా నాయకులు బక్క దేవిద్రాజు వేమ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మెరుగైన ఆరోగ్యం కొరకు ఎమ్మెల్యే సహాయం



ప్రజాపాలన ప్రతినిది శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తి మండలం,పుల్లారెడ్డి కండ్రిగ ఎస్సీ కాలనీకి చెందిన రేష్మ (12) పెరాలసిస్ వల్ల అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నారు. మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని మేఘన న్యూరాలజీ హాస్పిటల్లో చేరాలని దానికి వారి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో ఈ రోజు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గంని కలిసి వారి సమస్యను విన్నవించుకున్నారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి చిన్నారి వైద్యం కొరకు ? 20,000/- ఆర్థిక సహాయం అందజేసి ఇంకా వారికి ఏమి సాయం కావాలన్నా తనకు నేరుగా ఫోన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం ఆట చదువుపై ఏకాగ్రతను పెంచుతుంది

### మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధం నాయుడు




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి: చదరంగం ఆట విద్యార్థులకు మానసిక ఉల్లాసంతోపాటు చదువుపై ఏకాగ్రతను పెంచుతుందని మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త బొల్లినేని జగన్నాధం నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట పాఠశాల నందు చెస్ చదరంగం కోచింగ్ ఇస్తున్న మాజీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సురేష్, సుబ్రహ్మణ్యంల తో కలిసి విద్యార్థినీ విద్యార్థులను బొల్లినేని జగన్నాధం నాయుడు శనివారం కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదరంగంపై ఉన్న ఆసక్తిని, ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనవంతు ప్రోత్సాహకంగా చదరంగం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తనవంతుగా బహుమతులను అందిస్తామని తెలిపారు. చదరంగం ఆట వలన మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, చదువు మీద పట్టుదల, కలుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలపై కూడా ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదరంగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ను అందిస్తామని చెప్పి, చదరంగంను ప్రోత్సహించి చదరంగం ఆట ఆవశ్యకతను వివరించారు. బొల్లినేని జగన్నాధం నాయుడు వెంట మద్దిలేడు మాజీ సర్పంచ్ పటాన్ ఫజ్రుల్లా ఖాన్, అబ్బూరి పుల్లయ్య నాయుడు, జగ్గరాజు పల్లి రమేష్, కార్తీక్ నాయుడు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొంతింటి కల నెరవేరింది: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే 26 ప్రజాపాలనశనివారం లింగాల గ్రామం జగనన్న లేఔట్ నందు లింగాల గ్రామానికి చెందిన అంబోజి భాస్కరరావు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసన సభ సభ్యులు సామినేని ఉదయభానుహాజరై ఆయ నచేతుల మీదుగా గృహప్రవేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు నూతన గృహా లతో సరికొత్త శోభను సంతరించుకుంటున్నాయ న్నా రు,జగనన్న కాలనీలు ఊళ్లుగా రూపాంతరం చెందు తున్నాయన్నారు.రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇల్లు లేని పేదలకు సొంతింటి కల లను సహకారం చేస్తున్నారని తెలిపారు. నిన్న అమ రావతి నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కానీ విని ఎరుగని రీతిలో 50,793 మంది అక్కాచెల్లెళ్లకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేశాల కనక చంద్రరావు,సచివాలయ కన్వీనర్ అంబోజి వెంకటకృ ష్ణ,అంబోజి ఆదం తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా సౌలభ్యము, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తిరుపతి జిల్లాలో మార్పులు

తిరుపతి జిల్లా. ప్రజాపాలన ప్రతినిది. : తిరుపతి ఈస్ట్ సబ్ డివిజన్ ను తిరుపతి సబ్ డివిజన్ గా పేరు మరియు పరిధి మార్పు. తిరుపతి వెస్ట్ సబ్ డివిజన్ ను చంద్రగిరి సబ్ డివిజన్ గా పేరు మరియు పరిధి మార్పు. ముత్యాల రెడ్డి పల్లి పోలీసు స్టేషన్ పేరును తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్ గా మార్పు. అలిపిరి, ఈస్ట్, వెస్ట్, ఎస్.వి.యు., తిరుచానూరు, ఎం.ఆర్. పల్లి పోలీసు స్టేషన్ల పరిధిలలో మార్పు. జూన్ 1వ తారీఖు నుండి పైన తెలిపిన మార్పులు అమలు చేయడం జరుగుతుంది. మారిన పరిధిల ప్రకారం సంబంధిత ప్రాంతాలకు చెందిన కేసులను కూడా నూతన పోలీస్ స్టేషన్లకు బదిలీ చేయడం జరుగుతుంది. జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్ తిరుపతి వెస్ట్ సబ్ డివిజన్ ను చంద్రగిరి సబ్ డివిజన్ గా పేరు మరియు పరిధి మార్పులు. కొత్తగా ఏర్పడిన చంద్రగిరి సబ్ డివిజన్ లోకి 07 పోలీస్ స్టేషన్లను అనగా 1.తిరుపతి రూరల్ (గతంలో ముత్యాలరెడ్డి పల్లి/ MR Palli) 2. తిరుచానూరు 3.చంద్రగిరి 4.రామచంద్ర పురం 5.పాకాల 6.యర్రావారి పాలెం 7.భాకరా పేట పోలీస్ స్టేషన్ లను చేర్చడం జరిగినది. గతంలో తిరుపతి ఈస్ట్ సబ్ డివిజన్ లో ఉ ండిన తిరుచానూరు పోలీస్ స్టేషన్ ని క్రొత్తగా ఏర్పడిన చంద్రగిరి సబ్ డివిజన్ లోనికి చేర్చడం జరిగినది. ఇదివరకు ఉన్న ముత్యాలరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ ను తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ గా మార్పు చేయడం జరిగినది. తిరుపతి ఈస్ట్ సబ్ డివిజన్ ను తిరుపతి సబ్ డివిజన్ గా పేరు మరియు పరిధి మార్పులు. కొత్తగా ఏర్పడిన తిరుపతి సబ్ డివిజన్ లోకి 04 పోలీస్ స్టేషన్లను అనగా 1.తిరుపతి ఈస్ట్ 2.అలిపిరి 3.వెస్ట్ 4.శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లను చేర్చడం జరిగింది. గతంలో తిరుపతి వెస్ట్ సబ్ డివిజన్ లో ఉన్న తిరుపతి వెస్ట్ మరియు ఎస్.వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లను ప్రస్తుతం క్రొత్తగా ఏర్పడిన తిరుపతి సబ్ డివిజన్ లోనికి చేర్చడం జరిగినది.. ముత్యాలరెడ్డి పోలీసు స్టేషన్ పేరును తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్ గా మారుస్తూ మరియు పరిధిలలో మార్పులు. ముత్యాలరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ ని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ గా పేరు మార్పు చేయడం జరిగినది. అంతేకాకుండా ముత్యాలరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ యొక్క పరిధి లో ఇంతకు మునుపు ఉన్న 15 గ్రామ పంచాయతీలు అనగా గాంధీపురం, చిగురువాడ, దుర్గసముద్రం, మల్లంగుంట, రామానుజపల్లి, సి.గొల్లపల్లి, పైడిపల్లి, పాతకాల్వ, పెరుమాళ్లపల్లి, సి. మల్లవరం, చెర్లోపల్లి, వెంకటపతి నగర్, పుదిపట్ల, పేరూరు, తుమ్మలగుంట లను యధావిధిగా తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో కొనసాగుతాయి. ఇది వరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధి లో నున్న 1.అవిలాల 2.లింగేశ్వర్ నగర్ 3.సాయి నగర్ 4.ఓటేరు 5.శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ లను అనగా హాస్పిటల్ జంక్షన్ నుండి శ్రీనివాస కళ్యాణ మండపం వరకు, శ్రీనివాస కళ్యాణ మండపం నుండి సింధు ఫ్లై ఓవర్ జంక్షన్ వరకు, సింధు ఫ్లై ఓవర్ జంక్షన్ నుండి RC పురం జంక్షన్ వరకు, RC పురం జంక్షన్ నుండి హాస్పిటల్ జంక్షన్ వరకు ఉన్న ఈ నాలుగు ప్రధాన మార్గాల మధ్య ఉన్న ప్రాంతాల నన్నింటినీ తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోకి కలపడం జరిగినది. తిరుపతి ఈస్ట్, అలిపిరి, తిరుపతి వెస్ట్, ఎస్.వి.యు., తిరుచానూరు పోలీసు స్టేషన్ల పరిధిలలో మార్పులు.

తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్పులు: ఇది వరకు ముత్యాలరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న తిరుపతి, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 15 మరియు 14 వ డివిజన్ లో కొంత భాగం అనగా అన్నమయ్య సర్కిల్ నుండి హాస్పిటల్ జంక్షన్ వరకు తూర్పు బాగంలో ఉన్న బైరాగిపట్టెడ మరియు ఇతర ప్రాంతములు మరియు %జు.నా.×% హాస్పిటల్ జంక్షన్ నుండి, %నా+నా% ఆర్ట్స్ కాలేజీ జంక్షన్ వరకు ఉన్న రోడ్డుకు ఉత్తరం వైపు ఉన్న ప్రాంతాలను, ఇది వరకు తిరుచానూరు పరిధిలో ఉన్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్ లోని శ్రీనివాస కళ్యాణమండపం నుండి వివేకానంద విగ్రహం రాఘవేంద్ర నగర్ 5 క్రాస్ నుండి కేశవాయనగుంట మెయిన్ రోడ్డు ఈ మధ్యలో ఉన్న భాగం అంతాను తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధి లోనికి మార్చడం జరిగినది.

అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మార్పులు: కొరమీను గుంట ప్రాంతం ఇదివరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిదిలో వుండినది ప్రస్తుతము సదరు ఏరియా పూర్తిగా అలిపిరి పోలీస్ స్టేషన్ యొక్క పరిది లోనికి మార్చడం జరిగింది.

తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్పులు: అలిపిరి పోలీస్ స్టేషన్ యొక్క పరిది లోని ఏరియాలు ఆర్.కె. డీలక్స్ జంక్షన్ నుండి గరుడ సర్కిల్ వరకు, స్విమ్స్ హాస్పిటల్, రుయా ఆసుపత్రి, బర్డ్ ఆసుపత్రి, ఆయుర్వేదిక్ కాలేజీ మరియు సంభందిత స్టాఫ్ క్వార్టర్స్, గరుడ సర్కిల్ నుండి జూ పార్క్ రోడ్, వేదిక్ యునివర్సిటి, సైన్స్ సెంటర్, అరవింద్ ఐ ఆసుపత్రి, టాటా కాన్సర్ హాస్పిటల్, భారతీయ విద్యా భవన్ వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్పు చేయడం జరిగింది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్పులు: ముత్యాలరెడ్డి పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లు 19, 20 మరియు 22 వ డివిజన్ లో కొంత భాగం అనగా అన్నమయ్య సర్కిల్ నుండి అవిలాల జంక్షన్ వరకు ఉన్న రోడ్డుకు పడమర గా ఉన్న ప్రాంతాలను, అవిలాల జంక్షన్ నుండి వైకుంఠపురం, తెలుగు తల్లి విగ్రహం, చాముండేశ్వరి గుడి వరకు ఉత్తరం వైపుగా గల ప్రాంతాలు మరియు %నా.నా% నగర్ లని యస్.వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధి లోనికి మార్చడం జరిగినది.

**తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మార్పులు**

తిరుచానూరు పోలీస్ స్టేషన్ యొక్క పరిధి లో ఇంతకు మునుపు ఉన్న 9 గ్రామ పంచాయతీలు అనగా తిరుచానూరు, పద్మావతి పురం, వేదాంతపురం, కేసిపేట, తనపల్లి, పాడిపేట, ముండ్లపూడి, బ్రాహ్మణపట్టు, కుంట్రపాకం తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో యధావిధిగా కొనసాగుతాయి. ఇది వరకు అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న 5 గ్రామ పంచాయతీలు అనగా 1.మంగళం క్వార్టర్స్ 2.రణధీర్ పురం 3.సప్తగిరి నగర్ 4.బిటిఆర్ పురం 5.శెట్టిపల్లి పంచాయతీలో గల ప్రాంతాలైన మంగళం, మిట్ట గాంధీ పురం, చెన్నాయగుంట గ్రామము లను తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధి లోకి కలపడం జరిగినది. కావున, పోలీస్ సంబంధిత సేవల కొరకు ప్రజలు పైన తెలిపిన పోలీస్ స్టేషన్ ల పరిధులలో మార్పులను గమనించగలరని కోరడమైనది.లి ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు కులశేఖర్ శాంతి భద్రత, డిఎస్పి లు సురేంద్ర రెడ్డి, యశ్వంత్, సిఐలు సురేంద్ర రెడ్డి, రవీంద్రనాథ్, సుబ్రమణ్యం రెడ్డి, అబ్బన్న వారు పాల్గొన్నారు.

# జడ శ్రావణ్ కుమార్ పై అవాకులు చవాకులు పేలితే నాలుకలు కోస్తాం..: డా గోదా జాన్ పాల్ జై భీమ్ భారత్ పార్టీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 27 (ప్రజా పాలన ప్రతినిధి): జై భీమ్ భారత్ పార్టీ అధినేత శ్రావణ్ కుమార్ పై అవాకులు చవాకులు పేలితే నాలుగు కోస్తామని నరసరావుపేట నియోజకవర్గ జై భీమ్ భారత పార్టీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోదా జాన్ పాల్ తీవ్రంగా మండిపడ్డారు. శనివారం పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక ఎన్జీవో హెూం లో జరిగిన మీడియా సమావేశంలో జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ లివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి అనే వ్యక్తి నిన్న సాక్షి ఛానల్ లో జై భీమ్ భారత్ పార్టీ అధినేత శ్రావణ్ కుమార్ ని తను జడ్జిగా పనిచేసేటప్పుడు అవినీతికి పాల్పడ్డాడని అందుకే రాజీనామా చేసి వచ్చాడని, సుగాలి ప్రీతి కేసులో బాధితుల పక్షాన కాకుండా నిందితులు పక్షాన వాదించాడని,దుర్మార్గుడు అనిలి కారం కూతలు కూసిన కారుమూరి వంకర్ రెడ్డి (వెంకటరెడ్డి) మీ పార్టీలో చదువుకున్న వాళ్ళ కన్నా నేరచరిత్ర కలిగిన ఎక్కువ ఉ న్నారని అన్నారు. అజ్ఞానులకి పదవులు ఇస్తే జగన్మోహన్ రెడ్డి ఇలాగే ఉంటుందని జడ్జిగా పనిచేసిన వ్యక్తి మీద ఆరోపణలు వస్తే రాజీనామా చేసే అవకాశం కూడా ఇవ్వకుండా విజిలెన్స్ కమిటీ ఒకటి నడుస్తుంది అన్న విషయం తెలియకపోవటం విచారకరమని, లిసుగాలి ప్రీతి కేసులో %షజూ% నెంబర్ 1581/2019 ని చెక్ చేసుకోమని అదే గిరిజన మహిళ కేసులో దర్యాప్తు చేయటం మీ ప్రభుత్వానికి చేతకాక సిబిఐ అప్ప చెపితే కనీసం ఈ రాష్ట్రంలో సీబీఐ ని కూడా దర్యాప్తు చేయకుండా అడ్డుపడిన ఘనత మీ ప్రభుత్వానికి ఉందని సుగాలి ప్రీతి కేసులో బాధితుల పక్షాన పోరాడిన ఏకైక నాయకుడు శ్రవణ్ కుమార్ అని అన్నారు. ఈ రాష్ట్రంలో దాదాపుగా మీరు చేసిన అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా లి30 వేల కేసులకు పైగా ఫైల్ చేయించి మీ ప్రభుత్వాన్ని గడగడలాడించిన ఏకైక పార్టీ జై భీమ్ భారత పార్టీ అనిలి రాష్ట్రంలో రాజధాని ప్రాంతంలో లక్షలాది మందికి ఇంటి స్థలాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మీరు రాజధాని అభివృద్ధి కోసం 30 వేల ఎకరాలు రైతులు ఇస్తే వాటిలో దాదాపుగా 12 వేల ఎకరాలు దళితులు,బీసీలు ఇచ్చారన్న విషయం మర్చి పక్క ప్రాంతాల వారికి స్థలాలు ఇచ్చి ఓటు బ్యాంకు ను పెంచుకునే ప్రయత్నం చేస్తున్న తీరు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీ పార్టీలో ఎవరికైనా కోర్టుల మీద గాని వాటి తీర్పుల మీద గాని సిబిఐ లాంటి భారతదేశ దర్యాప్తు సంస్థల మీద గాని గౌరవం లేని వ్యక్తులు మీరని లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేసిన మీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్న విషయాన్ని మరిచి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. లికారుమూరు వెంకటరెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే నీ నాలుక కోస్తామనిలి, జడ శ్రావణ్ తో చర్చకు మీకు దమ్ముంటే మీ ఛానల్ సాక్షి కైనా మీకు సాహసం ఉంటే ఏ ఛానల్ కైనా డిబేట్లోకి వచ్చి మాట్లాడాలని హితవు పలికారు. ఈ రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చన్న వరకు జరిగిన హత్యలు అత్యాచారాలపై జై భీమ్ భారత పార్టీ గడపగడపకు దగా ప్రభుత్వం అనే పుస్తకం ద్వారా ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లిందని, జడ శ్రావణ్ కుమార్ అవినీతి చేశాడని మాట్లాడుతున్న మీకు ఆనాడు చీఫ్ జస్టిస్ గా ఉన్న నాగార్జున రెడ్డి తన ఇంటికి శ్రవణ్ కుమార్ ని పిలిపించి రాజీనామా ని ఉ పసంహరించుకోవాలని అడిగిన వైనం తెలుసుకొని మీడియా ముందు మాట్లాడాలని,మీరు చేసిన తప్పులు మాట్లాడితే వ్యక్తిగతంగా మాట్లాడుతున్న దుర్మార్గులు మీరు మీ పార్టీ నాయకులని ఇప్పటికైనా రాష్ట్ర ప్రజా శ్రేయస్సు కొరకు పని చేయాలని పార్టీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సిబిఐ దర్యాప్తుని కించపరిచే విధంగా మాట్లాడటం దారుణమని లిసాక్షాత్తు జగన్ బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్ పాత్ర ఉందేమోనని సిబిఐ అఫిడవిట్ దాఖలు చేసిన విషయాన్ని కూడా దుర్మార్గంగా మాట్లాడుతున్న మీకు భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారులి . ఈ సమావేశంలో వుస్తెల జయ రావు, సేవా సామేలు, మెడ బలిమి సాంబశివ, కీర్తీ పాటి వెంకటేశ్వర్లు, గుడిపూడి ఏసురత్నం తదితరులు వున్నారు...

## 4వ సారి సైదాభి అనే మహిళకి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రాయపూడి శ్రీకాంత్



జగ్గయ్యపేట వే 26 ప్రజాపాలన ప్రతినిధి:నేలవెల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ సహకారంతో నిర్విరామంగా 638 రోజులుగా కొన సాగుతున్న రక్త దాన కార్యక్రమంశనివారం సైదాభి అనే మహిళకి శస్త్ర చికిత్స నిమిత్తం జగ్గయ్యపేట పట్ట ణంలోని ప్రైవేటు హాస్పిటల్ లో ఏ పాజిటివ్ బ్లడ్ 1 యూనిట్ అవసరమైంది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్ పర్సన్ శ్రీకాంత్ 4 వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. రక్తదాతల కోసం షేక్ రజాక్,షేక్ రబ్బానీ,తూము శ్యాము,ముత్యాల బాలు ,ముత్యాల మోహన్ తదితరులు ప్రయత్నం చేశారు.


## చింతా రామలింగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ, రవ్వ కేసరి, పులిహార పంపిణీ



కారంపూడి..మే27...ప్రజాపాలన.. ప్రతినిధి... పట్టణము లో నీ గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన వాసవి సేవాదళ్ చలివేంద్రం వద్ద కీర్తిశేషులు చింతా రామలింగేశ్వరరావు (రామలింగం) పుట్టినరోజు సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ, 400 మందికి పులిహార, రవ్వ కేసరి పంపిణీ చేశారు చింతా వెంకాయమ్మ చింతా. అనుపమ కూతురు చింతా. శోభిత కుమారుడు చింత .ఈశ్వర్ చింతా రమేష్ శ్రీమతి రూప సహకరించారు ఈ కార్యక్రమంలో చింతామల్లయ్య ధర్మపత్ని సుశీల, బళ్ళారి. పార్వతి, ఇమ్మడిశెట్టి కోమలి, మద్దు మల్లేశ్వరి, కొల్లిపోర .హాసిని, ఉ మ్మడి గుంటూరు జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు భవిరిశెట్టి రామారావు, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మూరి కిషోర్, కొత్త బ్రహ్మేశ్వరరావు, ఆతుకూరి గోపి, పోలూరి శ్రీనివాసరావు, కజ్జం హనుమంతరావు, ఊటుకూరి రాము, పోలూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 'మాస్ స్ట్రైక్'..మహేష్ తో

# త్రివిక్రమ్ ఊహించని మాస్ సంభవం.!





ప్రస్తుతం మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకుడు త్రివిక్రమ్ తో అయితే తమ కాంబోలో చేస్తున్న హ్యాట్రిక్ సినిమా కోసం తెలిసిందే. దీనిపై కూడా సెన్సేషనల్ హైప్ ఉంది. మరి మహేష్ కోసం త్రివిక్రమ్ ఈసారి మరికాస్త కొత్తగా ట్రై చేస్తుండగా ఈ మే 31 ట్రీట్ కోసం అయితే ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ ట్రీట్ కి ముందు అయితే మేకర్స్ ఈరోజు ఓ సాలిడ్ అప్డేట్ ఇస్తున్నట్టుగా మేకర్స్ అనౌన్స్ చేశారు.మరి ఈ సాలిడ్ అప్డేట్ అయితే ఇప్పుడు మేకర్స్ రివీల్ చేశారు. మరి ఓ ప్రీ లుక్ పోస్టర్ అన్నట్టుగా మహేష్ పై ఓ సూపర్ మాస్ పోస్టర్ ని మేకర్స్ ఇప్పుడు వదిలారు. చేతిలో బీడీ పెట్టుకొని తలకి ఎర్ర తువ్వాలుతో మహేష్ తో అయితే త్రివిక్రమ్ ఊహించని మాస్ సంభవంనే ప్లాన్ చేస్తున్నారని చెప్పాలి. మరి మాస్ స్ట్రైక్ అంటూ ఈ మే 31కి అయితే ఫ్యాన్స్ కి అదిరే ట్రీట్ ని ప్లాన్ చేస్తున్నట్టుగా ఈ పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు. ఇక ఆరోజు హైప్ ఎలా ఉంటుందో చూడాలి.

# సమంత అన్ స్టాపబుల్ కాంబో..?




స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం మళ్లీ తన పూర్తి ఫోకస్ అంతా సినిమాల మీద పెడుతుంది. పర్సనల్ ప్రొఫెషనల్ ఇలా అన్ని విభాగాల్లో మ్యాటర్లను సెటిల్ చేసుకున్న సాం ఇక మీదట ఎలాంటి గ్యాప్ లేకుండా సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యింది. త్వరలో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమాతో రాబోతున్న సమంత ఆ సినిమా తర్వాత ప్రాజెక్ట్ ఫిక్స్ చేసుకుంది. సమంత నెక్స్ట్ సినిమా ఇంట్రెస్టింగ్ కాంబోలో రాబోతుందని తెలుస్తుంది. అదేంటి అంటే డీజే టిల్లుతో స్టార్ బోయ్ క్రేజ్ తెచ్చుకున్న సిద్ధు జొన్నలగడ్డ హీరోగా సమంత హీరోయిన్ గా ఒక సినిమా వస్తుందట.ఈ సినిమాను ఎస్.ఆర్.టి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రామ్ తాళ్లూరి నిర్మిస్తారని తెలుస్తుంది. ఈ సినిమాను నందిని రెడ్డి డైరెక్ట్ చేయబోతున్నారు. రీసెంట్ గా అన్నీ మంచి శకునములే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నందిని రెడ్డి సమంతతో మరో సినిమా ఫిక్స్ చేసుకుంది. ఆల్రెడీ సమంతతో జబర్దస్త్ ఓ బేబీ సినిమాలు చేసిన నందిని రెడ్డి హ్యాట్రిక్ సినిమా చేసింది. ఇక ఈ సినిమాకు కథ %దీయా% రవి అందిస్తున్నారని టాక్.బివిఎస్ మూల కథ అందించగా ఆ కథతోనే నందిని రెడ్డి సినిమా ఉండబోతుందని అర్థమవుతుంది. బివిఎస్ రవి ఈమధ్య బాలకృష్ణ అన్ స్టాపబుల్ కి కాన్సెప్ట్ రైటర్ గా వర్క్ చేశారు. బాలయ్య బాబు షో సక్సెస్ అవడంతో మళ్లీ ఫామ్ లోకి వచ్చారు బివిఎస్ రవి.డైరెక్టర్ గా కూడా రెండు ప్రయత్నాలు చేసిన బివిఎస్ రవి ప్రస్తుతం సినిమాలకు కథలు ఇస్తూ కెరీర్ కొనసాగిస్తున్నారు. డీజే టిల్లు సినిమాతో సూపర్ పాపులర్ అయిన సిద్ధు కెరీర్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నాడు. ఆల్రెడీ టిల్లు స్క్వేర్ సెట్స్ మీద ఉంది.లేటెస్ట్ గా సమంతతో సినిమా ఫైనల్ అయ్యింది. ఈ సినిమా తప్పకుండా సిద్ధు కెరీర్ కి బాగా హెల్ప్ అవుతుందని చెప్పొచ్చు. ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ త్వరలో రాబోతుందని తెలుస్తుంది. సిద్ధు తో సమంత రొమాన్స్ ఎలా ఉండబోతుందో చూడాలి.ఈ సినిమాతో పాటుగా సమంత బాలీవుడ్ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరించడానికి రెడీ అవుతుంది. తెలుగులో స్టార్ హీరోల సినిమాలే కాదు యంగ్ హీరోలతో కూడా కలిసి జత కట్టేందుకు సై అనేస్తుంది. సో ఈ విధంగా వరుస సినిమాలతో దూసుకెళ్తుంటే సమంత కెరీర్ ఎప్పటికీ అన్ స్టాపబుల్ అనిపించేలా ఉంది.

# లాస్ట్ 90 రోజుల్లో "ఆదిపురుష్" దే హవా.!




ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ దగ్గర భారీ హైప్ ఉన్న లేటెస్ట్ చిత్రాల్లో మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సినిమా "ఆదిపురుష్" కూడా ఒకటి. మరి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి మరో 1000 కోట్ల వసూళ్ల సినిమాగా రాబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ని దర్శకుడు ఓంరౌత్ అయితే తెరకెక్కించాడు.ఇప్పుడు పలు అప్డేట్స్ ఈవెంట్స్ తో బిజీగా బిజీగా ఉన్న చిత్ర యూనిట్ లేటెస్ట్ గానే సెకండ్ సింగిల్ ని కూడా అనౌన్స్ చేసింది. ఇక ఈ అవైటెడ్ ప్రాజెక్ట్ అయితే ఇప్పుడు ఏ రేంజ్ లో హాట్ టాపిక్ గా ఉందో తెలుస్తుంది. మెయిన్ గా యూట్యూబ్ లో అయితే గత మూడు నెలలు నుంచి కూడా "ఆదిపురుష్" కోసవే ఆడియెన్స్ అంతా ఆసక్తిగా చూస్తున్నారట.ఈ 90 రోజుల్లో కూడా అత్యధికంగా వెతికిన టాపిక్ గా అయితే ఆదిపురుష్ ఇప్పుడు నిలిచింది. దీనితో యూట్యూబ్ అంతా కూడా ఆదిపురుష్ హవానే నడుస్తుంది అని చెప్పాలి. ఇక ఈ అవైటెడ్ సినిమా అయితే ఈ జూన్ 16న గ్రాండ్ గా పాన్ వరల్డ్ లెవెల్లో రిలీజ్ కాబోతుంది.

# కీర్తి..కృతి టాలీవుడ్ కి బైబై చెప్పేస్తున్నారా?



టాలీవుడ్ లో ఇప్పుడా భామలిద్దరి పరిస్థితి ఏం బాలేదా? అవకాశాల కోసం ఇతర పరిశ్రమలపై ఆధారపడాల్సి వస్తోందా? ఆ భామలు సైతం అక్కడే దృష్టి పెట్టారా? అంటే అవుననే తెలుస్తోంది. ఇంతకీ ఎవరా? ఇద్దరు భామలు అంటే? వివరాల్లోకి వెళ్లాల్సిందే. మాలీవుడ్ బ్యూటీ కీర్తి సురేష్ భారీ ఆశలతో టాలీవుడ్ లో కి అడుగు పెట్టింది. అవకాశాలు బాగానే వరించాయి. 'మహానటి' లాంటి సినిమా ఆమెకి దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. కానీ అమ్మడి కెరీర్ ఆ తర్వాత అనుకున్నంత వేగం పుంజుకోలేదు.తాను ఒకటను కుంటే? సన్నివేశం మరోలా కనిపించింది. ఆ సినిమా తర్వాత స్టార్ హీరోలతో అవకాశాలు అందుకోవడానికి చాలా సాహసాలే చేసింది. అలా చేయగా చేయగా చివరికి సూపర్ స్టార్ మహేష్ తో 'సర్కారు వారి పాట'లో నటించింది.ఆ తర్వాత కొన్ని సినిమాలు చేసింది. ఈ సమయంలో గ్లామర్ పాత్రల్లోనూ నటించడానికి సై అనేసింది. అవకాశాలు రాకపోయేసరికి రూల్స్ అన్నింటిని పక్కనబెట్టేసి కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. అయినా సరే టాలీవుడ్ నో వే అనేసింది.ఇప్పటికీ కీర్తికి సరైన అవకాశాలు రాలేదు. ప్రస్తుతం చిరంజీవి హీరోగా నటిస్తోన్న 'భోళాశంకర్' లో ఆయనకు చెల్లి పాత్ర పోషిస్తుంది. అన్నా-చెల్లి సెంటిమెంట్ స్టోరీ అయినా? స్టార్ హీరోకి చెల్లి పాత్రకి పడిపోయిందంటే? మార్కెట్ లో డిమాండ్ పడిపోయినట్లుగానే ట్రేడ్ భావిస్తుంది. ప్రస్తుతం ఆ ఒక్క ఛాన్స్ మినహా కొత్త అవకాశాలేవి లేదు.ఇక 'ఉప్పెన'తో దూసుకొచ్చిన హాట్ బ్యూటీ కృతి శెట్టి టాలీవుడ్ లో నెంబర్ వన్ అవుతుందని అంతా అంచనా వేసారు. కానీ ఆ లెక్కలు తప్పాయి. వరుస వైఫల్యాలు అమ్మడిని రేసులో వెనక్కి నెట్టాయి. టైర్ 2 హీరోలతో కొన్ని సినిమాలు చేయడానికే సాహసించాల్సి వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో టైర్ వన్ హీరోలతో ఛాన్స్ అంటే అంత ఈజీ కాదు. జాన్వీ కపూర్.. దీపికా పదుకొణే..అలియా భట్ ...కియారా లాంటి భామలు పోటీని తట్టుకుని టాలీవుడ్ లో దూసుకు రావడంతో! కష్టమనే తెలుస్తుంది. దీంతో ఇద్దరు భామలిప్పుడు తమిళ..మలయాళ.. కన్నడ భాషలపై దృష్టిపెడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మాలీవుడ్ లో ఓ సినిమా చేస్తుంది కృతి. కొన్ని చిత్రాలకు సైన్ చేయాల్సి ఉంది. అలాగే కీర్తి ఏకంగా ఐదారు తమిళ సినిమాలు చేస్తుంది. ఈ సంకేతాలే ఆ భామలి ద్దర్నీ టాలీవుడ్ కి దూరం చేస్తున్నాయా? అన్న సందేహాన్ని బలపరుస్తున్నాయి.

# ప్రభాస్ తో త్రివిక్రమ్ మాసివ్ ప్రాజెక్ట్.?



ప్రస్తుతం మన టాలీవుడ్ సినిమా దగ్గర ఫుల్ బిజీగా ఉన్న స్టార్ హీరోస్ లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా ఒకరు. మరి ప్రభాస్ ఇపుడు అనేక సినిమాలకు ఒకే చేసి ఆల్రెడీ కొన్ని రిలీజ్ కి కొన్ని షూటింగ్ లో కూడా బిజీగా ఉన్నాయి. అంతే కాకుండా ఇంకా ఒకే చేయాల్సిన చిత్రాలు కూడా ఉన్నాయి. ఇక ఈ లైనప్ లో అయితే లేటెస్ట్ గా మరో క్రేజీ రూమర్ ఒకటి బయటకి వచ్చింది. ప్రభాస్ తో ఇప్పుడు మాటల మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అయితే ఓ భారీ చిత్రం ప్లాన్ చేస్తున్నట్టుగా రూమర్స్ మొదలయ్యాయి. అయితే త్రివిక్రమ్ ఇప్పటివరకు తాను గాని ప్రభాస్ గాని చేయని ఓ సరికొత్త సబ్జెక్టు అయితే డార్లింగ్ కి నరేట్ చేసినట్టుగా తెలుస్తుంది. మరి ఈ ఇంట్రెస్టింగ్ కాంబో ఎంతవరకు నిజం అనేది కాలమే నిర్ణయించాలి. ప్రస్తుతం త్రివిక్రమ్ అయితే మహేష్ సినిమాతో బిజీగా ఉన్నారు.

# ఆ టాప్ డైరెక్టర్తో నాని పాన్ ఇండియా మూవీ



తెలుగులో టాలెంట్ ఉన్న హీరోలు చాలా మందే ఉన్నారు. అందులో ముందుగా చెప్పుకోవాల్సిన పేర్లలో నేచురల్ స్టార్ నాని ఒకటి. అంతలా ఇతగాడు సుదీర్ఘ కాలంగా తనదైన సహజసిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేస్తోన్నాడు. అంతేకాదు ఎన్నో సినిమాలను వన్ మ్యాన్ షోలుగా మార్చుకుని విజయాలను కూడా సొంతం చేసుకుని కెరీర్ను సక్సెస్ఫుల్గా తీసుకెళ్తోన్నాడు.హిట్లు ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసే నేచురల్ స్టార్ నాని.. ఈ ఏడాది 'దసరా' అనే పాన్ ఇండియా చిత్రంతో వచ్చాడు. దీనికి అన్ని ఏరియాలు భాషల్లో భారీ రెస్పాన్స్ రావడంతో సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ ఉత్సాహంతోనే ఇప్పుడు తన 30వ సినిమాను కూడా చేస్తోన్నాడు. కొత్త దర్శకుడు తెరకెక్కించే ఈ చిత్రం షూటింగ్ ఎంతో వేగంగా సాగుతోంది.ఇప్పటికే ఓ సినిమా షూటింగ్లో పాల్గొంటోన్న నాని.. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. దీన్ని తెరకెక్కించేది మరెవరో కాదు.. 'దృశ్యం' సిరీస్తో దేశం మొత్తం తనవైపు తిరిగి చూసేలా చేసుకున్న మలయాళ దర్శకుడు జీతూ జోషెఫ్. అవును.. అక్కడ స్టార్ డైరెక్టర్గా సత్తా చాటుతోన్న ఆయన.. త్వరలోనే నానితో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారట.ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఇటీవలే నేచురల్ స్టార్ నాని – మలయాళ బడా డైరెక్టర్ జీతూ జోసెఫ్ సమావేశం అయ్యారట. ఇందులో ఆయన ఓ క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని వినిపించారని తెలిసింది. ఇది నానికి బాగా నచ్చడంతో వెంటనే ఓకే చేసేశాడని అంటున్నారు. ఇక ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన అతి త్వరలోనే రాబోతుందని ఫిలిం నగర్లో ప్రచారం జరుగుతోంది.మరోవైపు.. నానికి జీతూ జోసెఫ్ తన మలయాళ సినిమా 'కూమన్: ది నైట్ రైడర్' కథను కూడా వినిపించినట్లు వార్తలు వస్తున్నాయి. దీన్ని తెలుగులోకి రీమేక్ చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఇందులో భాగంగానే నానిని కలిసి చర్చలు జరిపారని కూడా అంటున్నారు. మొత్తానికి ఈ సినిమానో కొత్త కథతోనో వీళ్లిద్దరూ ప్రాజెక్టును చేయడం ఖాయంగా కనిపిస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com